ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 96 సోమవారం 23 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 96 Monday 23 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# రైతు భరోసా నిధులు విడుదల

- రైతు భరోసా నిధులు విడుదల చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమ
- రైతు భరోసా కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం
- రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల
- తొలి విడతగా రూ.3,590 కోట్లు అన్నదాతల ఖాతాల్లో నిధులు జమ చేయనున్న ప్రభుత్వం
- రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడి



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 22 :** రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుతు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల - మిగతా 2 లో

2 లో

## మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
- తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ పరిధి విస్తరణ
- వర్సిటీ కిందకు 113 పాలిటెక్నిక్, 282 ఐటీఐ కాలేజీలు
- రద్దు కానున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి
- ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి స్కిల్స్ యూనివర్సిటీ
- విద్యా విధానం-2026 సిఫార్సుల మేరకు కీలక మార్పులు

## తెలంగాణలో బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు



2 లో

- టీడీఆర్‌పై కొత్త గైడ్‌లైన్స్ జారీ
- భవన నిర్మాణ నిబంధనలపై తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు
- 21 మీటర్ల కంటే ఎత్తైన భవనాలను హైరైజ్‌గా గుర్తింపు
- నిబంధనలకు లోబడి అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి
- బిల్డింగ్ అనుమతి, ఆక్యుపెన్సీకి ముందు టీడీఆర్ సమర్పణ తప్పనిసరి
- సెట్‌బ్యాక్‌లో 10 శాతం వరకు సడలింపులకు అవకాశం

# చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

- పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులను సమీక్షించేందుకు ప్రధాని మోదీ కీలక సమావేశం
- ఢిల్లీలో మంత్రులతో ప్రధాని మోదీ సమీక్ష
- పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో ఇంధన కొరతపై ప్రధాని సమీక్ష
- నిరంతరంగా ఇంధన సరఫరా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 22 :** పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం సీనియర్ మంత్రులతో సమావేశమయ్యారు. దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై ప్రధాని మోదీ చర్చించారు. వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పరిశీలిస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలో ఉంచుకుంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ చాలా తక్కువ నౌకలను మాత్రమే దీని గుండా అనుమతిస్తోంది. ఈ దిగ్బంధం వల్ల భారత్ సహా అనేక దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ నాయకులతో ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. - మిగతా 2 లో

## ఇరాన్ ప్రతీకార దాడితో వణికిన ఇజ్రాయెల్ నగరాలు

- క్షిపణులతో ఇజ్రాయెల్ పై విరుచుకుపడ్డ ఇరాన్
- డిమోన్ అణు కేంద్రం సమీపంలోనే దాడులు జరగడంతో ఉద్రిక్తత
- 100 మందికి పైగా పౌరులకు గాయాలు, భారీ ఆస్తి నష్టం
- పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం



2 లో



2 లో

## మరొక యువగళం హామీకి కార్యరూపం

- ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్ర పండుగ
- శెట్టిబలిజ జాతిపితకు సముచిత గౌరవం
- ప్రతి ఏటా మార్చి 23న అధికారికంగా వేడుకలు జరపాలని ప్రభుత్వ ఉత్తర్వులు




2 లో

## శత్రుదేశాల నీటి ప్లాంట్లే మా లక్ష్యం!

- ట్రంప్ హెచ్చరికకు ఇరాన్ కౌంటర్
- గల్ఫ్ దేశాలు 90 శాతం మంచినీటికి ఈ ప్లాంట్లపైనే ఆధారపడతాయి
- ఒక్క క్షిపణి దాడితో కోట్లాది మందికి నీటి కష్టాలు తప్పవని హెచ్చరిక
- హర్మూజ్ వివాదం 'నీటి యుద్ధం' వైపు మళ్లు-తోందని ఆందోళన

# అభివృద్ధిపై అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐఎస్బీ సదస్సులో ప్రసంగించిన ఏపీ సీఎం చంద్రబాబు
- బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను నాలెడ్జ్ హబ్‌గా మార్చిన విధానం వెల్లడి
- అభివృద్ధి చేసినా రాజకీయంగా ఎదురైన ఓటములు, నేర్పిన పాఠాల ప్రస్తావన
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులతో ఏపీ భవిష్యత్‌కు బలమైన పునాది వేశామని వివరణ
- సంపద సృష్టితో పాటు సమాజ సేవ కూడా ముఖ్యమని పారిశ్రామికవేత్తలకు పిలుపు




**వార్త సంధ్య, అమరావతి, మార్చి 22 :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన తన ప్రస్థానాన్ని, రాజకీయంగా ఎదురైన సవాళ్లను, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ కోసం తనకున్న దార్శనికతను ఆయన పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనేవి మూడు కీలక స్తంభాలని, వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

**బంజరు భూమి నుంచి భాగ్యనగరంగా...**

1995లో తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేనాటికి హైదరాబాద్, సికింద్రాబాద్ అనే జంట నగరాలు మాత్రమే ఉన్నాయని - మిగతా 2 లో

# అమరావతిలో నివసించే వారు 20 ఏళ్లు ఎక్కువ జీవిస్తారు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో సౌత్ ఏషియా లెర్నింగ్ మీట్
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటును 15 శాతానికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి
- హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే అమరావతిని తీర్చిదిద్దుతానని ఉద్ఘాటన
- గతంలో తన కృషి వల్లే హైదరాబాద్‌కు ఐటీ, జీనోమ్ వ్యాలీ వచ్చాయని స్పష్టీకరణ



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 22 :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటును 15 శాతానికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన 'సౌత్ ఏషియా లెర్నింగ్ మీట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా, అమరావతిని ప్రపంచంలోనే ఓ అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని, అక్కడ నివసించే వారు మిగతా వారికంటే 20 ఏళ్లు ఎక్కువ జీవించేలా అత్యుత్తమ వాతావరణం కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిగతా ప్రాంతాలతో పోల్చితే ఏపీ రాజధానిలో జీవన ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉండేలా చూస్తామని చెప్పారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నగర అభివృద్ధికి తాను చేసిన కృషిని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## మనిషి దప్పికతో దండిగా వ్యాపారం!



ఈ నెల నుంచి ఎండలు పెరిగి, అనేక ప్రాంతాల్లో తాగు నీటి సమస్య తీవ్రం కానుంది. సామాన్య ప్రజలు కిలోమీటర్ల దూరం మండుటెండలో నడిచి వెళ్లి గుంతల నుంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి. గత పాలక ప్రభుత్వాలు, నేటి మోదీ ప్రభుత్వం తాగునీటిని ప్రజలకు అందించే విధానాలు చేపట్టకుండా, ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు కనుసన్నల్లో దేశ జల విధానాలు రూపొందించి, నీటి ప్రైవేటీకరణ విధానాలు అమలు జరిపాయి, జరుపుతున్నాయి. 2002లో భారత ప్రభుత్వం జాతీయ జల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ విధానం ప్రకారం ప్రభుత్వాలు ఎక్కడ సాధ్యమైతే అక్కడ జల వనరుల ప్లానింగ్, అభివృద్ధి, నిర్వహణ కోసం ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఒక దశాబ్ద కాలంలోనే దేశంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో నడిచే ప్రాజెక్టుల సంఖ్య 300కు చేరింది. కానీ నీటి సరఫరాలో ఇతర దేశాల్లో లాగానే భారత్ లోనూ ప్రైవేట్ రంగం విఫలమైంది.ప్రకృతి సహజమైన నీరు సకల జీవరాశులకు సహజంగా లభించాలి. ప్రజల తాగు, సాగు అవసరాలకు నీరు అందేలా చూడటం ప్రభుత్వాల బాధ్యత. కానీ ఆ బాధ్యతను నెరవేర్చడంలో పాలక ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. ప్రభుత్వాల నుంచి నీటిపై హక్కులు పొందిన కార్పొరేట్ సంస్థలు నీటి ద్వారా వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. ఫలితంగా సహజ నీటి వనరులపై ప్రజలు హక్కు కోల్పోతున్నారు. ఏ ప్రైవేటీకరణ అయినా బడా వ్యాపారుల కోసమే అన్నది వాస్తవం. ప్రైవేట్ కంపెనీలు అధిక మొత్తంలో లాభాలు గడించడమనే కోణం నుంచి నీటి నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటాయి తప్ప ప్రజల అవసరాల కోణంలో ఆలోచించవు. దీర్ఘకాలిక మనుగడ దృక్పథం వాటికి ఉండదు. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్‌ల ద్వారా బహుళజాతి సంస్థలు ప్రజా నీటి వనరులను ప్రైవేటీకరించి తమతో కాంట్రాక్ట్ కుదుర్చుకోవాలని అర్ధవలస దేశాలపై విపరీతమైన ఒత్తిడి చేస్తున్నాయి.నీటి వ్యాపారం ద్వారా బడా కంపెనీలు వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తుండగా, ప్రజల జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. నేడు దేశంలో మూడు వేల ఆర్గనైజ్డ్ కంపెనీలు, మరో 12వేల అన్‌ఆర్గనైజ్డ్ కంపెనీలు ఉన్నాయని అంచనా. పెప్సీ, కోకాకోలా బహుళజాతి కంపెనీలు పలు బ్రాండ్లతో నీటి వ్యాపారం ద్వారా వేలకోట్ల భారత సంపదను కొల్లగొడుతున్నాయి. 2022 నాటికి భారత్‌లో రూ.43,663 కోట్ల నీటి వ్యాపారం జరిగింది. 202526 నాటికి మార్కెట్ నీటి విలువ రూ.69వేల కోట్లుగా ఉంటుందని అంచనా. 2031 నాటికి సుమారు లక్షా 2వేల కోట్ల మార్కెట్ పరిమాణానికి చేరుకుంటుందని ఆర్థికవేత్తల అంచనా. బడా సంస్థల నీటి వ్యాపారం వల్ల 2050 నాటికి భారతదేశంలో నీటి సంక్షోభం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అనేక నివేదికలు తెలుపుతున్నాయి. ఈ పరిస్థితులు ఏర్పడకుండా ఉండాలంటే సహజ నీటి వనరులపై ప్రజలదే హక్కు అని, నీటి వనరులను ప్రైవేటీకరణ చేసే హక్కు ప్రభుత్వాలకు లేదని, బహుళజాతి సంస్థల నీటి వ్యాపార అనుమతులు రద్దు చేయాలని ప్రజలు ఉద్యమించాలి.

## అమరావతిలో నివసించే వారు 20 ఏళ్లు ఎక్కువ జీవిస్తారు

**మొదటిపేజీ తరువాయి –** "1990లలో ఇంటర్నెట్ కొత్తగా వచ్చినప్పుడు ఐటీ కంపెనీలను తీసుకురావడానికి ఎంతో శ్రమించాను. ఢిల్లీ వెళ్లి బిల్ గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం పెట్టాలని కోరాను. నాటి ప్రధాని వాజ్‌పేయితో చర్చించి టెలికాం సంస్కరణలు తీసుకువచ్చాం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం 5 వేల ఎకరాలు సేకరించాం. ట్రిపుల్ ఐటీ, నల్సార్, జీనోమ్ వ్యాలీ వంటివి నా కృషితోనే సాధ్యమయ్యాయి" అని వివరించారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ.. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రాబోతోందని, భవిష్యత్తులో ప్రపంచ డేటా సెంటర్లన్నీ భారత్‌కే వస్తాయని జోస్యం చెప్పారు. ప్రస్తుతం హార్టికల్చర్, ఆక్వాకల్చర్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, గ్రీన్, సోలార్ ఎనర్జీని కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గతంలో తాము ప్రవేశపెట్టిన పీపీపీ విధానంలోనే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్టులు, ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. 2019–24 మధ్య కాలంలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేసిన చంద్రబాబు, ఇకపై రాష్ట్రాన్ని వేగంగా ప్రగతి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ప్రధాని మోదీ కీలక భేటీ

**మొదటిపేజీ తరువాయి – గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు :** మరోవైపు గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సిటీ గ్యాస్ ప్రాజెక్టుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తూనే, కీలక రంగాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపులను పెంచింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) సరఫరాను పెంచేందుకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ దరఖాస్తులను 10 రోజులలోపు పరిష్కరించాలని పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పెసో) ఆదేశించింది. ఎల్పీజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, పీఎన్‌జీకి మారాలని పట్టణ, నగరాల్లోని వాణిజ్య ఎల్పీజీ వినియోగదారులకు సూచించింది. గృహ ఎల్పీజీ సరఫరా స్థిరంగా ఉందని, పంపిణీ కేంద్రాల వద్ద ఎక్కడా సరఫరా నిలిచిపోలేదని, పేర్కొంది. భయాందోళనలతో చేసే బుకింగ్‌లు కూడా తగ్గుముఖం పట్టాయని పేర్కొంది.

## మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి.ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం–2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.గత ఏడాది ఆగస్టులో పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

# అభివృద్ధిపై అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను

**మొదటిపేజీ తరువాయి –** చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, బిల్ గేట్స్ తీసుకొచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని గమనించి, భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించానని తెలిపారు. అప్పట్లో సైబరాబాద్ ప్రాంతం మొత్తం పాములు, ముళ్లపొదలతో నిండిన బంజరు భూమి అని, అక్కడ హైటెక్ సిటీ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ మొదట వెనుకాడిందని చెప్పారు.అయితే, వారిని ఒప్పించి పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో కేవలం 15 నెలల్లోనే ఆ అద్భుత కట్టడాన్ని పూర్తి చేశామని వివరించారు. ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి, కేవలం 10 నిమిషాల అపాయింట్‌మెంట్‌లో 45 నిమిషాల పాటు చర్చించి, భారతీయుల ప్రతిభను వివరించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పించానని, ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోందని అన్నారు.

**ఐఎస్బీ, విమానాశ్రయం.. హైదరాబాద్‌కు కొత్త రూపు**

హైదరాబాద్‌కు ఐఎస్బీని తీసుకురావడానికి తాను పడిన శ్రమను చంద్రబాబు వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు కలిసి ముంబై, బెంగళూరు, చెన్నైలలో ఐఎస్బీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలియగానే, తాను వెంటనే వారిని సంప్రదించి హైదరాబాద్‌కు ఆహ్వానించానని తెలిపారు. వారిని ఒప్పించడానికి తన మంత్రివర్గ సహచరులను విమానాశ్రయానికి పంపి, తానే స్వయంగా వారికి అల్పాహారం వడ్డించానని గుర్తు చేసుకున్నారు.మిగతా నగరాలు ఇచ్చే ఆఫర్ల కన్నా "బెస్ట్ ప్లస్ వన్" ఇస్తానని ఒక్క మాటతో హామీ ఇచ్చానని, తన చిత్తశుద్ధిని నమ్మి వారే హైదరాబాద్‌లో ఐఎస్బీ ఏర్పాటుకు ముందుకొచ్చారని చెప్పారు. అలాగే, చిన్నగా ఉన్న బేగంపేట విమానాశ్రయానికి ముందుగా ట్రాఫిక్ పెంచి, ఆ తర్వాత 5,000 ఎకరాల్లో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా నిర్మించామని తెలిపారు.

**అభివృద్ధి చేసినా.. రాజకీయంగా ఎదురుదెబ్బలు**

ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజమని చంద్రబాబు అన్నారు. 1999 నుంచి 2004 వరకు హైదరాబాద్ అభివృద్ధికి ఎన్నో పనులు చేసినా, 2004 ఎన్నికల్లో ఓటమి పాలయ్యానని అంగీకరించారు. "అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ (శీఎంవంంఐశీఅ) వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను. కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది" అని ఆయన వ్యాఖ్యానించారు.పదేళ్ల తర్వాత 2014లో అధికారంలోకి వచ్చినా, రాష్ట్ర విభజన తర్వాత మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వచ్చిందని అన్నారు. 2019లో మరోసారి ఓటమి ఎదురైందని, ఈ అనుభవాలు తనను మరింత రాటుదేల్చాయని తెలిపారు.

**విభజన తర్వాత.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా**

2024లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇప్పుడు తన ముందున్న ఏకైక లక్ష్యం "స్వర్ణాంధ్ర ప్రదేశ్" నిర్మాణమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని, దానిని తిరిగి పునర్నిర్మించే పనిలో ఉన్నానని చెప్పారు. గత 21 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని వివరించారు. గూగుల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో భారీ డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయని, కడపలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. విజన్ 2047 !×క్యుమెంట్ సిద్ధం చేశామని, వచ్చే 15 ఏళ్ల పాటు ఏటా 15% వృద్ధి రేటు సాధించి, 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని అన్నారు.

**అమరావతి, పోలవరం.. ఏపీకి జీవనాధారాలు**

అమరావతి కేవలం రాజధాని కాదని, అది ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 33,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని, ఇప్పుడు మళ్లీ పనులు వేగవంతం చేశామని తెలిపారు. "అమరావతిని హైదరాబాద్ ప్లస్ సిటీగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నివాసయోగ్య నగరాల్లో ఒకటిగా నిర్మించి తీరుతా" అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ మరమ్మతులు పూర్తిచేసి, వచ్చే ఏడాదికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. పారిశ్రామికవేత్తలు సంపద సృష్టితో పాటు సామాజిక బాధ్యతను కూడా విస్మరించవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాను గతంలో పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌ను ప్రోత్సహించానని, ఇప్పుడు సమాజంలోని అసమానతలను తగ్గించడానికి మోడల్‌ను ముందుకు తెస్తున్నానని చెప్పారు. 10–20" అనే కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నానని, అంటే "మార్గదర్శి– బంగారం" అని అర్థమని వివరించారు. సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10% మంది, అట్టడుగున ఉన్న 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. డబ్బు ఇవ్వడమే కాకుండా, వారికి మార్గనిర్దేశం చేసి చేయూతనివ్వడం ద్వారానే నిజమైన సంతృప్తి లభిస్తుందని హితవు పలికారు.

# ఇరాన్ ప్రతీకార దాడితో వణికిన ఇజ్రాయెల్ నగరాలు

**మొదటిపేజీ తరువాయి –** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. తమ అణు కేంద్రంపై దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై శనివారం రాత్రి ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలోని డిమోనా, అరద్ నగరాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ముఖ్యంగా, ఇజ్రాయెల్ ప్రధాన అణు పరిశోధన కేంద్రానికి కేవలం 20 కిలోమీటర్ల దూరంలోనే క్షిపణులు పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఆకాశం నుంచి నిప్పుల వర్షంలా దూసుకొచ్చిన క్షిపణులు జనావాసాలపై పడటంతో తీవ్ర విధ్వంసం జరిగింది. పేలుళ్ల ధాటికి పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఇళ్ల తలుపులు, కిటికీలు ఊడిపడ్డాయి. ఇళ్లలోని సామాగ్రి చెల్లాచెదురుగా పడిపోయింది. ప్రాణభయంతో జనం పరుగులు తీయగా, ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం నెలకొంది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఇరాన్ దాడిలో పెద్ద సంఖ్యలో పౌరులు గాయపడ్డారు. అరద్ నగరంలో 84 మంది, డిమోనాలో 33 మంది గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. వీరిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో ష్రాప్నెల్ (క్షిపణి శకలాలు) తగిలి తీవ్రంగా గాయపడిన 10 ఏళ్ల బాలుడు, 40 ఏళ్ల మహిళ కూడా ఉన్నారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తమ దేశంలోని నతాంజ్ అణు కేంద్రంపై దాడికి ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు ఇరాన్



ప్రకటించిన విషయం తెలిసిందే.

## మరొక యువగళం హామీకి కార్యరూపం



**మొదటిపేజీ తరువాయి –** యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి.కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## శత్రుదేశాల నీటి ప్లాంట్లే మా లక్ష్యం!

**మొదటిపేజీ తరువాయి –** హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన 48 గంటల హెచ్చరికలకు ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ దేశంలోని విద్యుత్ కేంద్రాలపై దాడి చేస్తే, పశ్చిమాసియాలోని శత్రుదేశాల మంచినీటి ప్లాంట్లనే లక్ష్యంగా చేసుకుంటామని ఘాటుగా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ సైనిక ఉన్నతాధికారులు చేసిన ప్రకటన గల్ఫ్ ప్రాంతంలో కొత్త ఉద్రిక్తతలకు దారితీసింది.పశ్చిమాసియాలోని సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ వంటి దేశాలు తమ తాగునీటి అవసరాల్లో దాదాపు 90 శాతం సముద్రపు నీటిని శుద్ధి చేసే డీశాలినేషన్ ప్లాంట్లపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ హెచ్చరికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ప్లాంట్లపై చిన్న క్షిపణి దాడి జరిగినా కోట్లాది మంది ప్రజలు తీవ్ర నీటి సంక్షోభంలో చిక్కుకుంటారు.విద్యుత్ ప్లాంట్లతో పోలిస్తే నీటి శుద్ధి కేంద్రాల పునరుద్ధరణ అత్యంత ఖర్చుతో కూడుకున్నది, ఎక్కువ సమయం తీసుకుంటుంది. అందుకే తమపై దాడి జరిగితే శత్రుదేశాల మనుగడనే దెబ్బతీసేలా ఈ ప్రణాళికను ఇరాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రకటనతో అమెరికాకే కాకుండా, ఆ దేశ మిత్రపక్షాలైన అరబ్ దేశాలకు కూడా ఇరాన్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చింది. దీంతో హర్మూజ్ జలసంధి వివాదం ఇప్పుడు 'నీటి యుద్ధం' వైపు మళ్లుతోందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ, ఇరు దేశాల నుంచి వస్తున్న ఇటువంటి కవ్వింపు చర్యలు, ప్రతిస్పందనలు గల్ఫ్‌లో యుద్ధ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

# రైతు భరోసా నిధులు విడుదల

**మొదటిపేజీ తరువాయి –** నాగేశ్వరరావు, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం ఈ నిధులను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకంజ వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని వివరించారు. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.

**పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి :** తెలంగాణ ప్రాంతం నిజాం కాలంలోనే వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగా ఉండేదని గుర్తు చేసిన సీఎం, రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించే వారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రంగారెడ్డి జిల్లా పంటల సాగు తగ్గిందన్నారు. ఫలితంగా కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోందన్న ఆయన, పంట మార్పిడి ద్వారా మాత్రమే వ్యవసాయం లాభసాటి అవుతుందని స్పష్టం చేశారు.సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా, ఒక్కో పంటకు ప్రసిద్ధి. తెలంగాణలో సారవంతమైన భూములున్నాయి. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరందరికీ తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు, అటు నుంచి రైతులకు చేరవేయనున్నారు. అయితే ఆదివారం సెలవు కావడంతో ఈ నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయి. రెండో విడతగా ఇరవై రోజుల అనంతరం రూ.2,650 కోట్లు, తర్వాత మూడో విడతగా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నారు. తెలంగాణలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉంది. మిగిలిన 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి.

**పంటల మార్పిడి చేస్తే బోనస్ :** పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం రాష్ట్రంలో అధిక కొరత, డిమాండ్ ఉన్న పంటలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదివారం నర్మెటలో జరిగే రైతు ఉత్సవాల్లో కొత్త పంటలకు బోనస్‌పై విధాన నిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో 30 రకాల పంటలను పండిస్తున్నారు. వీటిని 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తున్నారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి.ప్రభుత్వం రెండేళ్లుగా సన్నవడ్లకు ప్రోత్సాహకం అందజేస్తోంది. దీనికోసం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తోంది. దీనికి 2025–26 బడ్జెట్‌లో రూ.1,800 కోట్లు కేటాయించింది. ఆయిల్‌పామ్‌తో పాటు ఇతర నూనె గింజలు, మొక్కజొన్న, పసుపు, పప్పు ధాన్యాలు, వేరుశనగ పంటలకు సైతం బోనస్ ఇవ్వాలని రైతుల నుంచి డిమాండ్లు పెరగడంతో ప్రభుత్వం దానిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే 2026–27 బడ్జెట్‌లో పంటల బోనస్‌కు మొత్తంగా రూ.3,500 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు

**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణలో భవన నిర్మాణ నిబంధనలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) వినియోగంపై కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు 21 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను ఇకపై హైరైజ్‌గా పరిగణించనున్నట్లు స్పష్టం చేసింది. నిర్మాణ రంగంలో పారదర్శకత, క్రమబద్ధీకరణ లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. కొత్త నిబంధనల ప్రకారం 2000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 40 అడుగుల రోడ్డు వద్ద 3 అంతస్తులు, 60 అడుగుల రోడ్డు వద్ద 4, 80 అడుగుల రోడ్డు వద్ద 5 అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. అయితే, 10 అంతస్తులు దాటిన భవనాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేసింది. 20 అంతస్తులు దాటిన భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్ కల్పించారు.750 నుంచి 2000 చదరపు మీటర్ల ప్లాట్లలో నిర్మించే 18 నుంచి 21 మీటర్ల ఎత్తున్న భవనాలకు టీడీఆర్ వాడకాన్ని తప్పనిసరి చేశారు. నాన్ హైరైజ్ భవనాలకు టీడీఆర్ ద్వారా సెట్‌బ్యాక్‌లో సడలింపులు ఇవ్వగా, హైరైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతించారు. భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసే సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి ముందు చెల్లించాల్సి ఉంటుందని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పులు నిర్మాణ రంగంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.



## సిసి రోడ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దపల్లి, మంథని మార్చి 22 (వార్త సంధ్య) :** మంథని మండలం లోని సూర్యయ్య పల్లి గ్రామంలో రైతువేదిక నుండి తేనుగగూడెం వరకు,మరియు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పోచమ్మ దేవాలయం వరకు15 లక్షల రూపాయలతో ఈజిఎస్ ఫండ్ కింద సీసీ రోడ్డు కు భూమి పూజ చేసిన సర్పంచ్ ఆర్ల నాగరాజు మరియు పాలకవర్గం సభ్యులు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు ఆర్ల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్ మాట్లాడుతూ మా సూరయ్య పల్లె గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సంబంధించి ఇంకొక రెండు రోడ్లు ఇబ్బందికరంగా ఉన్నాయని వాటిని పూర్తిచేయాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని మరి కొద్ది రోజులలో ఆ రోడ్డును పూర్తిస్థాయిలో సాంక్షన్ చేపించి వేపించడం జరుగుతుందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరెల్లి సుచిత-వరుణ్, వార్డు సభ్యులు భీముని చిన్న స్వామి,సుంకరి శ్రావణ్,ఆర్ల క్రాంతి,ఆకుల సందీప్, రేపాక దుర్గమ్మ శ్రీనివాస్,జెంజర్ల అమరేందర్,రావుల బానమ్మ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జంజర్ల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంజర్ల రాజు,కోరబోయిన కిట్టు,జంజర్ల పెద్దగట్టయ్య,కొండ్ర రాజయ్య,తాటి సమ్మయ్య, చింత నిప్పుల రవి,రేపాక శంకర్,రేపాక మల్లయ్య,తాటికట్టి రమ్మక్క,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల సురేష్,రావుల నాగేష్ గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## పరిపూర్ణ బాలల ఆశ్రమంలో అన్నదానం చేసిన విజయవాడ వాస్తవ్యులు.




**తిరువూరు,మార్చి 22 (వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువురు నియోజకవర్గం :** తిరువూరు పట్టణం బైపాస్ రోడ్‌లో, స్థానిక సూర్యా రెస్టారెంట్ సమీపంలో ఉన్న పరిపూర్ణ బాలల ఆశ్రమం నందు అన్నదానం కార్యక్రమం. నిర్వహిం చారు,విజయవాడకు చెందిన దారావతు తిరపతయ్య జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు దారావతు ఝాన్సీకుమారి.ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులకు రుచికరమైన భోజనాన్ని వడ్డించి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఇలాంటి సేవా కార్య క్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.అన్నదానం అనంతరం దాతల కుటుంబ సభ్యులకు ఆశ్రమం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆశ్రమ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## అధ్వానమైన రోడ్డును బాగు చెయాండి.



**తిరువూరు, మార్చి 22(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** ఏ కొండూరు మండలం కంభంపాడు గ్రామపంచాయతీ అట్ల ప్రగడ గ్రామం నందు సామాన్య ప్రజలు, గ్రామస్తులు, ప్రయాణికులు బయటికి రావాలంటే రోడ్లు గుంతలు మయం. భయపడు తున్న ఉపాధి కోసం వెళ్లే ప్రయాణికులు, స్థానిక ప్రజలు. గత కొద్ది రోజుల క్రితం వాటర్ పైప్ లైన్ వేసిన విషయం అందరికీ తెలిసినదే పైపులైన్ కోసం తవ్విన గుంటలను పూడ్చకపోవడం, బిసి కాలనీ వద్ద బ్రిడ్జి కూలిపోవడం. హరిజనవాడ నందు పెద్ద పెద్ద గుంతలు మయం. కనీసం గుంతలైన పూడ్చని అధికారులు. ఈ రోడ్డు సమస్యను అధికారులు స్థానిక నాయకులు వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రుద్రంపూర్‌లో డాక్టర్ బి.ఎస్.రావు కు ఘన సన్మానం



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 22 (వార్తా సంధ్య) :** ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 6వ డివిజన్ కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించిన అనంతరం, మొదటిసారిగా రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో క్రికెట్ ఆడటానికి విచ్చేసిన డాక్టర్ బి.ఎస్.రావు (ఎమ్మెస్ ఇఎన్టి) ను రుద్రంపూర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఆర్సీసీ క్లబ్ టీం సభ్యులు రాకేష్, గుమ్మడి నిశాంత్, కట్టా లక్ష్మణ్, హనుమంతు, నవీన్ కుమార్, బైపల్లి మహేష్, అర్జున్, రియాజ్, డివిన్, వర్ధన్, సాయి నాయుడు, సాయి (రుద్రంపూర్), వెంకీ, శరత్, కోల హరీష్, విశ్వనాథ్, ఆరెల్లి శ్రీనివాస్, మహేష్, కిరణ్, కృష్ణారావు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 22 (వార్తా సంధ్య) :** మార్చి 23వ తేదీ, సోమవారం నాడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# 40 ఏళ్ల హస్త బంధం.. గులాబీలో కొత్త ఆశ!

### ప్రజల కోసం జీవన్ రెడ్డి మరో పోరాటం మొదలు!

**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 22(వార్త సంధ్య):** జగిత్యాల రాజకీయ గగనంలో మరోసారి మెరుపు మెరుస్తోంది. ఒక నాయకుడి నిర్ణయం, వేలాది మంది కార్యకర్తల భావోద్వేగం, లక్షలాది మంది ప్రజల ఆశలు.. అన్నీ ఒక్క క్షణంలో కలిసిన అపూర్వ ఘట్టం! ఈ నెల 25న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తన కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహించి, తన రాజకీయ భవిష్యత్‌పై కీలక నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇది సాధారణ సమావేశం కాదు.. ఒక యుగానికి ముగింపు, మరో కొత్త యుగానికి ఆరంభం! 40 ఏళ్ల పాటు కాంగ్రెస్‌కు అంకితభావంతో సేవ చేసిన జీవన్ రెడ్డి... ఒక్కసారిగా తీసుకున్న ఈ నిర్ణయం వెనుక వ్యక్తిగత లాభం లేదు. అది ఒక ఆత్మగౌరవ పోరాటం! తనతో నడిచిన కార్యకర్తల గౌరవం కోసం... తనను నమ్ముకున్న ప్రజల భవిష్యత్తు కోసం... ఒంటరిగా భరించిన అవమానాలను కూడా గౌరవంగా మలచుకున్న ధైర్యవంతుడి ప్రకటన! ఆయన కళ్లలో కనిపించే ఆవేదన, కార్యకర్తల ముఖాల్లో కనిపించే నమ్మకం... ఇది కేవలం రాజకీయ మార్పు కాదు, ఇది ఒక తండ్రి తన కుటుంబం కోసం చేసే త్యాగం!

**రైతు ఇంటి బిడ్డ నుంచి ప్రజల హృదయాలలో స్థానం వరకు...**

1951 జనవరి 5న జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపెల్లి గ్రామం లో జన్మించిన జీవన్ రెడ్డి... ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టినా.. అసాధారణమైన ప్రజా నాయకుడిగా ఎదిగారు. విద్యలో ప్రతిభ చూపి న్యాయవాదిగా మారినా... ప్రజల కోసం పోరాడాలనే సంకల్పం ఆయనను రాజకీయాల్లోకి తీసుకువచ్చింది. 1981లో పంచాయతీ సమితి అధ్యక్షుడిగా మొదలైన ఈ ప్రయాణం... 1983లో ఎమ్మెల్యేగా, ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా ఎదిగే స్థాయికి చేరింది. అసమ్మతులు వచ్చినా సిద్ధాంతాలకు తలొగ్గని వ్యక్తిత్వం ఆయనది. 1984లో కాంగ్రెస్‌లో చేరిన తర్వాత... 40 ఏళ్ల పాటు ఒక్కరోజు కూడా వెనక్కి తగ్గకుండా పార్టీకి సేవ చేసిన అరుదైన నేతగా నిలిచారు.



**గెలుపు--ఓటములు కాదు... సేవే ఆయనకు ప్రమాణం!**

1989 నుంచి 2004 వరకు పలు మార్లు ఎమ్మెల్యేగా విజయం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో మంత్రి బాధ్యతలు...తెలంగాణ ఉద్యమంలో నిబద్ధత... 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఉత్తర తెలంగాణలో గౌరవం నిలబెట్టిన నాయకుడు...ఓటములు వచ్చినా వెనుకడుగు వేయని ధైర్యం, గెలిచినా అహంకారం రాని వినయం.. ఇవి జీవన్ రెడ్డి వ్యక్తిత్వానికి అద్దం పడతాయి. జగిత్యాల ప్రజలు ప్రేమగా పిలిచే "జీవనన్న"... కేవలం నాయకుడు కాదు.. ఒక కుటుంబ సభ్యుడు!

అవమానాల మధ్య కూడా విలువలను వదలని నాయకుడు...

తనను ఎదిగించిన పార్టీ నుంచే తన వర్గానికి జరిగిన అన్యాయం... పదవుల పంపకాల్లో స్పష్టమైన వివక్ష... కార్యకర్తల మనోభావాలకు గాయం... ఇవన్నీ ఆయనను లోలోపల కలిచివేశాయి. కానీ ఆయన తొందరపడలేదు... పోరాడారు... ప్రశ్నించారు... ఎదిరించారు. చివరికి తన గౌరవం, తన కార్యకర్తల గౌరవం కాపాడుకునే దిశగా నిర్ణయం తీసుకున్నారు. ఇది రాజకీయ మార్పు కాదు... ఇది ఒక విలువల ప్రకటన!

**కార్యకర్తల సమావేశంలో కొత్త దిశ... ప్రజల కోసం కొత్త పోరాటం!**

ఈ నెల 25న జరగబోయే కార్యకర్తల భారీ సమావేశంలో తీసుకోనున్న నిర్ణయం ద్వారా... జీవన్ రెడ్డి తన అనుభవం, తన ప్రజా బలం, తన కట్టుబాటు.. ఇప్పటి నుంచి ఇవన్నీ కొత్త రాజకీయ దిశకు సేవ చేయబోతున్నాయి! జగిత్యాలలో కొత్త రాజకీయ సమీకరణాలు ప్రారంభం కానున్నాయి. ఆయనతో పాటు వేలాది కార్యకర్తలు, అభిమానులు కూడా ఈ ప్రయాణంలో భాగమవుతున్నారు. ఇది ఆయన ఒంటరి ప్రయాణం కాదు... ఇది జగిత్యాల ప్రజలందరి ప్రయాణం!

**ప్రజల గుండెల్లో నిలిచే నాయకుడికి కొత్త అధ్యాయం...**

జీవన్ రెడ్డి రాజకీయ జీవితం ఒక పుస్తకం అయితే... ప్రతి అధ్యాయం ప్రజల కోసం రాసిందే! టీడీపీ నుంచి కాంగ్రెస్... ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణ... ఇప్పుడు కొత్త దిశ వరకు.. అన్ని మార్పుల మధ్య ఆయన మారని విషయం ఒక్కటే.. ప్రజల పట్ల ఆయన నిబద్ధత! మార్చి 25న జరగబోయే ఈ కార్యకర్తల సమావేశం... కేవలం ఒక సమావేశం కాదు.. ఒక భావోద్వేగం! జీవన్ రెడ్డి అడుగులు ఎక్కడ పడితే అక్కడ మార్పు తప్పనిసరి... ఆయన నిలిచిన చోట ప్రజల గళం వినిపిస్తుంది. ఇప్పుడు ఆ గళం మరింత గట్టిగా, మరింత ధైర్యంగా వినిపించబోతోందా? జగిత్యాల మరోసారి "జీవనన్న" నాయకత్వంలో కొత్త చరిత్రను సృష్టించబోతుందా? మార్చి 25... కేవలం ఒక తేదీ కాదు.. ఒక భావోద్వేగం!

## బీసీ లాయర్ అసోసియేషన్ మన తెలంగాణలోని బార్ల అసోసియేషన్ ఎన్నికల్లో బహుజనులనే ఎన్నుకుందామని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు చెప్పారు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 22 :**ఆదివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న హైకోర్టు జిల్లా కోర్టులు కోర్టు అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో కీలకపాదూరు బహుజనులే కైవసం చేసుకునేలా అందరూ ఐక్యతను ప్రదర్శించాలని కోరారు మార్చి 26న జరగనున్న హైకోర్టు జిల్లా కోర్టు మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బహుజనుల గెలుపొందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు మన తెలంగాణలోని బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బహుజనులను ఎన్నుకున్నామని రాష్ట్ర అధ్యక్షులు తలకోక్కుల రాజు పిలుపునిచ్చారు . ఈ ఎన్నికల్లో మన ఐక్యత ప్రదర్శించి మన సత్తా చాటాలని ఆయన కోరారు ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్ గౌడ్ మాట్లాడుతూ 20 18 నుంచి 20 25 వరకు దేశవ్యాప్తంగా హైకోర్టు న్యాయమూర్తులు 743 జడ్జిల్లో పోసులు అధ్యాపకులు కులాలు 616 ఓ బీసీలు 93 ఎస్సీలు 23 ఎస్టీలు 17 నియామకం జరిగిందని ఆయన తెలిపారు హైకోర్టు న్యాయమూర్తులుగా 42 మంది ఎంపికైతే 30000 మంది ఓసిలు బ్రాహ్మణులు 13 మంది రెడ్లు ఐదుగురు కమ్మలు ఇద్దరూ ఇతర రాష్ట్రాల నుంచి ఓసీలు 19 మంది బీసీలు కేవలం ముగ్గురు మాత్రమే నియామకం చేశారని ఆయన తెలిపారు బీసీ కులాల జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు ఉనికి




చాటుకునేందుకు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బహుజనులు ఎన్నుకుందామని పిలుపునిచ్చారు భోజన జీవితాలపై తీర్పులు చెప్పే న్యాయమూర్తులు ఆ బహుజన మధ్య నుండి రావాలని ఆయన కోరారు బహుజనులు జరుగుతున్న బహుజనులకు జరుగుతున్న అన్యాయాల గురించి ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో విటల్ గౌడ్ తో పాటుపలువు బీసీ నేతలు పాల్గొని ప్రసంగించారు

## అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పునర్ వైభవం కోసం ఎమ్మెల్యే కూనంనేని నిరంతర కృషి

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుంది**

**కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల కోసం రూ. 15 లక్షల నిధులు మంజూరు**

**అంబేద్కర్ ఆశయ సాధనలో ఐక్యమత్యంతో ముందుకు సాగాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**




**కొత్తగూడెం కార్పొరేషన్, మార్చి 22 (వార్త సంధ్య) :** అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పునర్ వైభవం కోసం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విశేషంగా కృషి చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నూతన అధ్యక్షులు మందా హనుమంతు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన తొలి సమావేశానికి ఆయనతోపాటు కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాసాబీర్ పాషా మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల నిమిత్తం ఎమ్మెల్యే కూనంనేని ఇప్పటికే రూ. 15 లక్షల నిధులను మంజూరు చేశారని, భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి దీనిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బహుజన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. సామాజిక చైతన్యం, పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ నాయకులు కూసపాటి శ్రీనివాస్, మద్దెల శివ కుమార్, సలిగంటి శ్రీనివాస్, కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, కంచర్ల జమలయ్య, కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యులు మధుసూదన్, చిన్ని, పీక కృష్ణ, గుండా రమేష్, పాల్, భూపేష్, మహిళా సభ్యులు కనుకుంట్ల రాములమ్మ, కరీష రత్నకుమారి, మంద నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులకు సన్మాన సభ కార్యక్రమం.



**తిరువూరు, మార్చి 22(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు లో గల సూర్య ఫంక్షన్ హాల్ నందు తిరువూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులకు సన్మాన సభ కార్యక్రమం నిర్వాహించారు గత ఐదేళ్ల పాలన ముగియడంతో ఘనంగా శాలువాలతో సత్కరించారు నియోజకవర్గ వై.ఎస్.ఆర్.సి.పి. ఇన్చార్జ్-నల్లగట్ల స్వామిదాస్.మున్సిపల్ ఉప ఎన్నికల్లో టిడిపి అధికార దర్పాన్ని ప్రదర్శించి డబ్బు, ప్రలోభాలు గురిచేసినప్పటికీ వైయస్ జగన్, పార్టీ జెండాను వదిలిపెట్టని కౌన్సిలర్లును అయన కోనియాడారు.పార్టీ నిర్ణయాన్ని గౌరవించి పార్టీ కోసమే పని చేసిన వారికి తగిన స్థానం ఎల్లప్పుడూ ఉంటుంధని అయన పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంపాపేట్ లో చైత్ర హైస్కూల్ ఘనంగా ప్రారంభోత్సవం




**చంపాపేట్, మార్చి22(వార్త సంధ్య) :** చంపాపేట్ లోని గవర్నమెంట్ ప్రెస్ కాలనీ లో ఆరోగ్య హాస్పిటల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఎస్.వి.ఎ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారి శ్రీ చైత్ర హై స్కూల్ ప్రారంభోత్సవానికి సైదాబాద్ భాజాపా మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్కూల్ యాజమాన్యంతో కలిసి ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందుగా యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చంపాపేట్ లో మొదటి సారిగా ఆధునిక సౌకర్యాలతో డే కేర్, ప్లే స్కూల్ ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కొనియాడారు.చిన్నారుల సమగ్ర అభివృద్ధికి డే కేర్, ప్లే స్కూల్ సెంటర్లు ఎంతో అవసరమని తెలిపారు. తల్లిదండ్రులు వారి వారి పనుల్లో వృత్తి రిత్యా బయటకు వెళ్లే సందర్భాలలో పిల్లలకు సురక్షితమైన, శ్రద్ధతో కూడిన వాతావరణాన్ని కల్పించడంలో డే కేర్ సెంటర్ ల ముఖ్యపాత్ర ఉంటుందని తెలిపారు . అనంతరం స్కూల్ యాజమాన్యం అక్షయ్ కుమార్ మాట్లాడుతూ.. చంపా పేటలో తమ ఎస్. వి.ఎ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ శ్రీ చైత్ర హై



స్కూల్ 3వ బ్రాంచ్ ని నూతనంగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తమ స్కూల్లో నర్సరీ నుండి 7వ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను తక్కువ ఖర్చులోనే అందిస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞులైన టీచర్లు ఆధునిక సౌకర్యాలు పిల్లల కోసం ఆట వస్తువులు, ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ద చూపుతూ విద్య బోధన అందించబడుతుందని యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్మాన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సాయిరాం నగర్ కాలనీ అధ్యక్షులు మునగాల జైహింద్ రెడ్డి, గవర్నమెంట్ ప్రెస్ కాలనీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణం బోనాలు.




**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 22(వార్త సంధ్య):**జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలోని మల్లన్న స్వామి దేవాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామ పెద్దలు,భక్తుల సమక్షంలో కళ్యాణోత్సవం జరిగింది. అనంతరం ఒగ్గుడోలు కళాకారుల వాయిద్యాలతో,మహిళలు పెద్దఎత్తున బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. మల్లన్న సన్నిధిలో ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు బూస గంగా మల్లయ్య,సంగ మల్లయ్య,వంగ మల్లయ్య,వంగ ప్రశాంత్,నాగుల రాజేందర్,గంగుల చిన్న గంగారాం,నాగుల గంగయ్య, మహేష్,హనుమాన్ మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

## భద్రాచల శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 22 :** హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో, పూజారులు, అధికారులు. ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణ అనుగుణంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించిన సీఎం ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా పూర్తిగా ఆగమశాస్త్రానుసారం అభివృద్ధి పనులు నిర్వహించాలని సూచించిన సీఎం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా ప్రణాళికలుండాలని తెలిపిన ముఖ్యమంత్రి వచ్చే గోదావరి పుష్కరాల నాటికి చేయగలిగిన పనులను ముందుగా గుర్తించి అంచనాలతో తొలి దశ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం గోదావరి పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని ఘాట్స్ నిర్మాణం, అభివృద్ధి ఉండాలన్న సీఎం 2027 మార్చి 31 నాటికి తొలిదశ అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు లక్ష్యంగా పనిచేయాలని సూచించిన సీఎం పుష్కరాలు ముగిసిన అనంతరం మిగతా పనులు పూర్తి చేసేందుకు ఇప్పుడే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం

## హరీష్ రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి :** ఆయిల్ పామ్ కంపెనీ ఇక్కడున్న ఎమ్మెల్యే కోసం కాదు... రైతుల కోసం నేను వివక్ష చూపను.. నాది వివక్ష చూపే తత్వం కాదు మేం పేదల కోసం పని చేస్తాం తప్... రాజకీయ నాయకుల కోసం కాదు వివక్ష గురించి మాట్లాడాలంటే ఆనాడు కొడంగల్ కు




ఎన్ని నిధులు ఇచ్చారో చర్చిద్దాం రండి పదేళ్లు ప్రజలు మిమ్మల్ని ఆశీర్వదించారు.. ఇప్పుడు పదేళ్లు ప్రజలు మమల్ని ఆశీర్వదిస్తారు2029 లో మళ్లీ అధికారం మాదే వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో ఎమ్మెల్యేగా గెలిపించిన వాళ్లను మంత్రిని చేసే బాధ్యత మా మంత్రులు వివేక్, దామన్నకు అప్పగిస్తున్నా కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో ఒకే కుటుంబం నుంచి శాసన సభ్యులుగా ఉంటున్నారు ఇతరులకు ఒక్క అవకాశం ఇవ్వండి మార్పు చేసి చూడండి.. మంచి జరుగుతుందో లేదో చూడండి మీర అడ్డుకుంటే ఏదీ ఆగదు మళ్లీ 2029 లో వస్తాం... సిద్దిపేటలో గెలిపించిన వ్యక్తిని మంత్రిని చేస్తాం సిద్దిపేటపై ఎలాంటి వివక్ష చూపాల్సిన అవసరం మాకు లేదు 119 నియోజకవర్గాలతో సమానంగా చూస్తాం.

## బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ కి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్తా సంధ్య, మార్చి 22:** లయన్స్ క్లబ్ వనస్థలిపురం ఆధ్వర్యంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్ మార్చి 22, 2026న ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు కమలానగర్‌లోని మార్వెల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగింది. మొత్తం 14 జట్లు ఈ పోటీలలో పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల.రవికుమార్ ప్రారంభించారు.లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షుడు లయన్ ఎస్.జె.ఎస్.నంద కిషోర్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీ.డీ.జీ.మనోహర్ రెడ్డి ,డిఎల్ రెడ్డి, సెక్రటరీ లయన్ పి.రవీందర్ రెడ్డి ,జెడ్.సి.వి.దురయ్య,మల్లికార్జున తదితర ప్రముఖులు పాల్గొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి హాజరైన అందరి సహకారంతో ఈ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది.

## జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున దేవాలయ నిర్మాణానికి 50,000/- రూపాయల విరాళం



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్తా సంధ్య, మార్చి 22:** లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతం శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్మితమవుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ నిర్మాణానికి ఇచ్చిన మాట ప్రకారం జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున 50,000/- రూపాయలు (అక్షరాల యాభై వేలు) విరాళంగా ఇవ్వడం జరిగింది. ఆధ్యాత్మిక సేవను పరమోన్నత ధర్మంగా భావిస్తూ,జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉంది. భగవంతుడి దయ కటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి , మహేష్ రెడ్డి, రాజు, కేశవ్ , ఉమా మహేశ్వర్ రావు, కాలనీ సంక్షేమ సంఘం వారు, ఆలయ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరం

- మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్
- మెగా హెల్ప్ క్యాంప్ కు విశేష స్పందన
- శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్
- అధిక సంఖ్యలో హాజరైన పేషెంట్లు




**పెద్దపల్లి, మంథని, మార్చి 22 వార్త సంధ్య) :** మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషకరమని, నిరుపేదలైన వారికి నిపుణులైన డాక్టర్లు పరీక్ష నిర్వహించి సేవలందించడం పై మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఆదివారం ప్రారంభించిన మెగా హెల్త్ క్యాంపు లో విశేషంగా ఆదరణ లభించినట్లు ఆయన తెలిపారు. కొన్ని అనివార్య కారణాలవల్ల మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి రాలేకపోయారని ఆయన తెలిపారు. ప్రచోపకరమైన ఇలాంటి కార్యక్రమాలు ఎవరు ఎక్కడ నిర్వహించినా తమ సంపూర్ణ సహకారం ఉంటుందని మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి అన్నారు. అనంతరం శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు తెలిపారు. మాట్లాడుతూ శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు నారాయణ గురూజీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ మెగా హెల్త్ క్యాంప్ లో కిమ్స్ హాస్పిటల్ సౌజన్యతో ఎందరో నిపుణులైన, విశేష ఆదరణ పొందిన డాక్టర్ల బృందం వారి సేవలందించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మెగా హెల్ప్ క్యాంపులో అని రంగాల్లో ప్రత్యేకత గాంచిన వైద్య నిపుణులు డాక్టర్ బి సాయి ఫణి చంద్ర, డాక్టర్ డిడ్డి హరి ప్రకాష్, డాక్టర్ విశాల్ కుమార్ చితికేశి, డాక్టర్ నవ వికాస్ జూకంటి అండ్ టీం, డాక్టర్ శ్రీ వర్ధన్ జాస్తి, డాక్టర్ శ్వేత పెండ్యాల, డాక్టర్ రోషన్ కుమార్ జైస్వాల్, డాక్టర్ నవ్య శ్రీ యనిగళ్ళ, డాక్టర్ గల్లా రఘు కిషోర్, డాక్టర్ వెలుగులేటి సాయి స్నేహిత లు పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్థానికత వీధిలో గల శ్రీ సీతారామ సేవా సదన్ వద్ద నిర్వహించారు. ఈ ఉచిత మెగా క్యాంపు ను అందరూ సద్వినియోగం వినియోగించుకున్నారు. ఈ మెగా క్యాంపులో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సదన్ నిర్వాహకులు కొల్లారపు శ్రీనివాస్, శ్రీరంభట్ల అంబరీష్, దుద్దిళ్ళ గణపతి, మేడగొని రాజమౌళి గౌడ్, పల్లి ప్రహ్లాద్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత:చుక్క చుక్క నీరు కలిస్తేనే సముద్రం

- వనస్థలిపురం నూతన సీఐ రవిబాబు



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్తా సంధ్య, మార్చి 22:** మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవంను పురస్కరించుకుని జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన వెంకటేశ్వర వీకర్ సెక్షన్ కాలనీ గణేష్ మండపం వేదికగా నిర్వహించిన కృత్రిమ పిచ్చుకల గూళ్లు, విత్తనాలు మరియు నీటి మూకుడులు, వస్త్ర సంచులు, తులసి మొక్కల ఉచిత పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం పలువురకు స్ఫూర్తిదాయకమని వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిబాబు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ రవి నాయక్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

పర్యావరణ స్పృహ: ప్రకృతిని కాపాడుకోవడంలో భావన శ్రీనివాస్ కృషి అభినందనీయం. వేసవిలో పక్షులకు గూళ్లు, మట్టి పాత్రలలో నీటిని ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. మట్టిని గుల్లగా చేసి నేలను సారవంతం చేయడంలో వానపాములది ప్రధాన పాత్ర అని కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడటం వలన అవి చనిపోవడంతో పాటు మట్టి శాశ్వతంగా జీవం కోల్పోయే ప్రమాదంలో పడుతున్నామని సి.ఐ అన్నారు. అలాగే భూమిపై ప్రతి జీవి పుట్టుకలో ఏదో పరమార్థం ఉంటుందని, కీటకాలనుండి పంటలు రక్షించటంలో పిచ్చుకలు తమ పాత్ర పోషిస్తాయని అన్నారు.

ప్రకృతి సమతుల్యతను కాపాడుకుంటూ చేసే పారిశ్రామిక అభివృద్ధి అన్ని విధాలా శ్రేయస్కరం అన్నారు. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వాడకాన్ని వీడి పర్యావరణహిత మరియు తిరిగి వాడుకునే వస్తువులను ప్రోత్సహించాలన్నారు. మనిషి మనుగడ జీవ వైవిధ్యంతో ముడిపడి ఉందని, పక్షులను కాపాడుకోవాల్సిన అవసరం మనిషికి ఉందని అన్నారు.

భద్రతపై సూచనలు:

కాలనీలలో దొంగతనాల నివారణకు సి.సి. కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరం, ప్రతి సి.సి కెమేరా ప్రతి క్షణం మనల్ని కాపాడే ఒక సెక్యూరిటీ గార్డ్ అని, విపరీతంగా ధర పెరిగిన బంగారం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఇంట్లో ఉన్నా బయటకు వెళ్లినా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పౌర విధులు తెలుసుకోకుండా, సామాజిక బాధ్యత తీసుకోకుండా ఆపద సమయంలో నన్ను రక్షించాలనడం ఎంతవరకు సమంజసం అన్నారు.

**స్థానిక పరిష్కారాలు:**

చిన్న చిన్న సమస్యలను సాగదీయకుండా స్థానికంగానే పరిష్కరించుకోవాలి. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించడానికి వెనుకాడకూడదు అని సిఐ అన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత: సైబర్ నేరాలు అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నాయని, మోసపోయిన తర్వాత డబ్బు రికవరీ చేయడం కష్టమని ముందు జాగ్రతతో ఉండటం ద్వారా వాటినుండి తప్పించుకోవచ్చు అని సీఐ హెచ్చరించారు.

**1930 హెల్ప్‌లైన్:**

ఎస్ఐ రవి నాయక్ మాట్లాడుతూ.. సైబర్ మోసానికి గురైన వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చేలోపే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుందని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది కేవలం ఒక నిబంధన మాత్రమే కాదని, మీ మరియు మీ మీద ఆధారపడిన మీ కుటుంబ భద్రతకు శ్రీరామరక్ష అని ఎస్ఐ రవి నాయక్ పేర్కొన్నారు.ప్రతి వాహనానికి సరైన ఇన్సూరెన్స్ ఉండాలని, ప్రమాదాలు జరిగినప్పుడు అది ఆర్థికంగా అండగా ఉంటుందని ఆయన వివరించారు. శ్రీ వెంకటేశ్వర కాలని వీకర్ సెక్షన్ సంక్షేమ సంఘం వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాటి రాంబాబు గౌడ్,జి.ఎస్ లక్ష్మణాచారి, పెద్దలు కె.ఎల్.ఎన్ రావు, పి.వి.ఆర్ కాలని, గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీ, భవాని ఎంక్లేవ్, శ్రీ గాయత్రి నగర్, జక్కిడి నగర్, సత్య సాగర్ కాలని, శాతవాహన నగర్, గాయత్రి నగర్ కాలనీల ప్రతినిధులు గోపాల్ దాస్ రాము, రేణుక, ప్రశాంత్ గౌడ్, సూర్యానాయక్, రాజీవ్, ఒవిఆర్ కుమార్, రవి కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, వనస్థలి పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు మెండెం లక్ష్మణ్, జాగృతి ప్రతినిధులు శ్రీరంగనాథ్, యాదా రామలింగేశ్వరరావు, అఖిల్, ప్రశాంత్, వెంకటేశ్వర కాలనీ కమిటి సభ్యులు, పర్యావరణ ప్రేమికులు, మహిళలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్‌లో మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం గారు ఘాటు వ్యాఖ్యలు.




**మునుగోడు :మార్చి- 22 (వార్త సంధ్య) :** మునుగోడు మండలం లో మందుల సత్యం మాట్లాడుతూ,"ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి చేయని ఊరు లేదు" అని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన చేసిన అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.చండూర్, చౌటుప్పల్‌ను మున్సి పాలిటీలుగా అభివృద్ధి చేయడం, చండూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం, డిండి ప్రాజెక్ట్, శివన్నగూడెం ప్రాజెక్ట్ పనులు ప్రారంభించడం---ఖశ్రీశ్రీ ఇవన్నీ ప్రభాకర్ రెడ్డి గారి కృషి ఫలితాలేనని అన్నారు. అలాగే సోలిపురం గ్రామానికి వంతెన మంజూరు చేయడం ఆయన అభివృద్ధి దృక్పథానికి నిదర్శనమని చెప్పారు.పేదల కోసం మునుగోడు నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రిని తీసుకురావడం ఆయన గొప్పతనమని కొనియాడారు. అభివృద్ధిని ఓర్చుకోలేక కొందరు వ్యక్తులు శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు.ప్రభాకర్ రెడ్డి గారు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని, మాట తప్పని నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని హెచ్చరించారు.ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి గారిపై తీవ్ర విమర్శలు చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆయన నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ఉకోండి గ్రామానికి 8 లక్షలు ఇస్తానని చెప్పి ఆ గ్రామాన్ని పట్టించుకోలేదని, చండూర్‌లో అయ్యప్పగుడికి కోటి రూపాయలు, వృద్ధులకు పెన్షన్లు ఇస్తానని చెప్పి మాట తప్పారని అన్నారు. అంతంపేట గ్రామంలో పేదలకు ఇళ్ల నిర్మాణ హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు."రాజగోపాల్ రెడ్డి గారికి కాంట్రాక్టులు, కమిషన్లు ముఖ్యం. కానీ ప్రభాకర్ రెడ్డి గారికి ప్రజలతో అనుబంధమే ముఖ్యం" అని అన్నారు."రోజుకో పార్టీ మారే వ్యక్తిత్వం ప్రభాకర్ రెడ్డి గారిది కాదు" అని వ్యాఖ్యానించారు.అలాగే, ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని రాజగోపాల్ రెడ్డి గారిని సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో ఊకోండి సర్పంచ్ పోలగోని విజయలక్ష్మి సైదులు, గుడాపూర్ సర్పంచ్ నన్నూరు భూపతిరెడ్డి,గుండ్లోరి గూడెం సర్పంచ్ జంగిలి సునీత సాంబయ్య, ప్రధాన కార్యదర్శి పగ్గిళ్ల సతీష్, మండల నాయకులు మధనబోయిన పరమేష్ యాదవ్,, నల్గొండ అంజి, ఈద శరత్ బాబు, ఎడవెల్లి సురేష్, వరంగట్టి శంకర్ ఐతగోని శేఖర్, దోటి కరుణాకర్, బండారు శ్రీనివాస్, , గోలి ప్రవీణ్, , గాలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ అభ్యాస కార్యక్రమంకి మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్తా సంధ్య, మార్చి 22:** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రచిక్షణ అభ్యాస కార్యక్రమంలో భాగంగా ఎల్‌బీ నగర్ నియోజకవర్గానికి సంబంధించి మంగల్ పల్లి కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా తరగతుల్లో డివిజన్ బీజేపీ శ్రేణులతో కలిసి హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపి, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.

## నజీర్ షేక్ ఆధ్వర్యంలో రంజాన్ విందులో పాల్గొన్న వనస్థలిపురం ఎస్.ఐ రవి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్తా సంధ్య, మార్చి 22:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వనస్థలిపురంలో నజీర్ షేక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో వనస్థలిపురం ఎస్సై రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై రవి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావానికి, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు.

# సరస్వతి పవర్ వివాదం 'విజయమ్మకు వాటాల బదిలీ చట్టబద్ధమే'

**జగన్, విజయమ్మ మధ్య కుదిరిన అవగాహన మేరకే వాటాల బదిలీలు జరిగాయని వెల్లడి**

**అభ్యంతరం చెబుతూ జగన్, భారతి ఎలాంటి లిఖితపూర్వక సమాచారం ఇవ్వలేదన్న సంస్థ**



సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్‌కు చెందిన వాటాలను విజయమ్మ పేరుతో బదలాయించిన చాలా కాలం తర్వాత ఈడీ ఆస్తుల్ని జప్తు చేసిందని, ఆ సంస్థ ఎన్‌సీఎల్‌ఏటీకి నివేదించింది. విజయమ్మ పేరుతో వాటాల బదిలీకి ముందు ఎలాంటి దశలోనూ అందుకు అనుమతించొద్దని వైఎస్ జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీలు కంపెనీకి లిఖితపూర్వక సమాచారమివ్వలేదని పేర్కొంది. వైఎస్ జగన్, విజయమ్మ మధ్య కుదిరిన అవగాహన మేరకే ఆమెకు వాటాల బదిలీ జరిగి హక్కులు సంక్రమించాయని తెలియజేసింది. విజయమ్మకు వాటాల బదిలీకి సంబంధించి చట్టబద్ధమైన పత్రాలున్నాయన్నది నిర్వివాద వాస్తవమని, వాటాల బదిలీకి ఎలాంటి అడ్డంకులూ లేవని స్పష్టం చేసింది.ఆ తీర్పు చట్టవిరుద్ధం: విజయమ్మ, చాగరి జనార్దన్‌రెడ్డిల పేరుతో వాటాలను బదలాయిస్తూ సరస్వతి పవర్ బోర్డు తీర్మానించడం, దాని ప్రకారం రిజిస్టర్‌లో సభ్యుల పేర్లను మార్చడాన్ని సవాల్ చేస్తూ జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీలు హైదరాబాద్ ఎన్‌సీఎల్‌ఏటీలో గతంలో పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన ఎన్‌సీఎల్‌ఏటీ, వాటాల బదలాయింపును రద్దు చేస్తూ జగన్, భారతి, క్లాసిక్‌రియాల్టీల పేర్లను పునరుద్ధరించాలంటూ గతేడాది జులై 29న తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు చట్టవిరుద్ధమని, దాని అమలును నిలిపివేస్తూ ఉత్తర్వులివ్వాలంటూ చెన్నై ఎన్‌సీఎల్‌ఏటీలో సరస్వతి పవర్ లిమిటెడ్, విజయమ్మ వేర్వేరుగా అప్పీళ్లు వేశారు. ఈ అప్పీళ్లలో వైఎస్ జగన్ తదితరులు కౌంటర్ వేస్తూ పలు ఆరోపణలు చేశారు. వాటిని తిప్పికొడుతూ ఇటీవల సరస్వతి పవర్ రిప్లై కౌంటర్ దాఖలు చేసింది. అప్పీల్ వేసే అర్హత కంపెనీకి లేదనడం సరికాదని తేల్చిచెప్పింది. రిజిస్టర్‌లో వాటాల బదిలీ మార్పునకు సంబంధించి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తీసుకున్న తీర్మానాలను, వాటాల బదిలీకి అనుసరించిన విధానాన్ని ఎన్‌సీఎల్‌టీ తప్పుపట్టిందని, అందువల్ల అప్పీల్ వేసే అర్హత కంపెనీకి ఉందని స్పష్టం చేసింది.ఉల్లంఘనలు జరగలేదు : తటస్థ వైఖరితో అప్పీలు వేసే అర్హత లేదని జగన్ తదితరులు తప్పుగా భావిస్తున్నారని, ఒకరి తరఫున వకాల్తా పుచ్చుకోలేదని సరస్వతి పవర్ కంపెనీ కౌంటర్‌లో పేర్కొంది. బోర్డు తీర్మానాలను సవరించాలంటూ ట్రైబ్యునల్ చెప్పడంతోనే అప్పీల్ దాఖలు చేశామని తెలిపింది. వాటాల బదిలీ ఒప్పందం, గిఫ్ట్‌డీడ్ అమలును ఎవరూ విభేదించడం లేదని, కొనుగోలు చేసిన వాటాలకు సొమ్ము చెల్లించలేదనీ చెప్పడం లేదని పేర్కొంది. విజయమ్మ పేరుతో వాటాల బదిలీ ప్రక్రియలో ఉల్లంఘనలేవీ జరగలేదని తెలిపింది. పరోక్షంగా గిఫ్ట్‌డీడ్ షేర్ కొనుగోలు ఒప్పందాలను రద్దు చేయాలని కోరడమే జగన్, భారతిరెడ్డిల ఉద్దేశమని పేర్కొంది. వివాదాస్పద వాస్తవాల ఆధారంగా రికార్డులను సవరించాలని కోరరాదని స్పష్టం చేసింది. పార్టీల మధ్య విక్రయ ఒప్పందం, వాటా కొనుగోలు ఒప్పందాలున్నాయని తెలిపింది. ఆ ప్రకారమే సొమ్ము చెల్లించారని వివరించింది.నోటీసు అవసరం లేదు : గిఫ్ట్‌డీడ్‌కు సంబంధించి జగన్, విజయమ్మల మధ్య ఇప్పటికీ ప్రేమ, ఆప్యాయతలు కొనసాగుతున్నాయనడంలో సందేహం లేదని స్పష్టం చేసింది. గిఫ్ట్‌డీడ్, వాటాల కొనుగోలు ఒప్పందాలను ఎవరూ తిరస్కరించనప్పుడు వాటాల బదిలీ అనేది కంపెనీకి, వాటాలు పొందిన వ్యక్తికి మధ్య జరిగే ఒక ప్రక్రియ మాత్రమేనని తెలిపింది. జగన్ తదితరులు కంపెనీ చట్టంలోని సెక్షన్-59 పరిధిలోకి రారని, వారికి ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేసే అర్హత లేదని పేర్కొంది. విజయమ్మ పత్రాలు కనిపించలేదని చెప్పడంతో బోర్డు సమావేశమై నోటరీతో రాతపూర్వక లేఖ పొందాక 2024 జులై 6న వాటాల బదిలీ జరిగిందని స్పష్టం చేసింది. ఆ సమయంలో జగన్ తదితరులకు నోటీసు ఇవ్వాల్సిన అవసరం లేదంది. చట్టప్రకారమే రిజిస్టర్‌లో పేర్ల మార్పిడి జరిగిందని, దీన్ని గుర్తించకుండా వివాదాస్పద వాస్తవాల ఆధారంగా హైదరాబాద్ ఎన్‌సీఎల్‌టీ ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని సరస్వతి పవర్ సంస్థ కోరింది.2021 జులై 24న క్లాసిక్ రియాల్టీ నుంచి వాటాల కొనుగోలు ఒప్పందం చేసుకున్నానని సరస్వతి పవర్ లిమిటెడ్ డైరెక్టర్ చాగరి జనార్దన్‌రెడ్డి ఎన్‌సీఎల్‌ఏటీకి సమర్పించిన రిప్లై కౌంటర్‌లో పేర్కొన్నారు. ఇందుకోసం రూ. 16 లక్షల 77వేలు చెల్లించినట్లు తెలిపారు. మొదట అదనపు డైరెక్టర్‌గా నియమితుడైన తాను 2021 సెప్టెంబరు 25న రెగ్యులర్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినట్లు వెల్లడించారు. భద్రత దృష్ట్యా కంపెనీ వాటాలన్నీ ఒకేచోట ఉంచాలన్న ఉద్దేశంతో తాను కొన్న వాటా ధ్రువీకరణ పత్రాలను, బదిలీ పత్రాలను విజయమ్మకు అప్పగించినట్లు వివరించారు.డైరెక్టర్‌గా తనను నియమించినప్పటికీ సభ్యుల రిజిస్టర్‌లో వాటాదారుగా పేరు నమోదు కాలేదని తెలియడంతో, అందుకోసం దరఖాస్తు చేసినట్లు తెలిపారు. రిజిస్టర్ సవరణకు వాటా ధ్రువీకరణ పత్రాలు లేవని తేలడంతో నోటరైజ్ లేఖను కంపెనీకి అందజేసినట్లు వివరించారు. ఎన్‌సీఎల్‌టీలో ఉత్తర్వు ఆధారంగా వాటా కొనుగోలు ఒప్పందం కింద చెల్లించిన ప్రతిఫలాన్ని వాపసు ఇస్తున్నట్లు క్లాసిక్ రియాల్టీ సమాచారం పంపిందనీ, ఇది సివిల్ కోర్టు ప్రక్రియను తప్పించుకోవడానికి చేస్తున్న ప్రయత్నమని చాగరి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇరుపక్షాల మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయడానికి సెక్షన్-59ని ప్రతివాదులు వాడుకుంటున్నట్లు స్పష్టమవుతోందని కౌంటర్‌లో పేర్కొన్నారు.

## రైతు మహోత్సవానికి తరలివెళ్లిన నాయకులు,రైతులు



**పెద్దపల్లి, మంథని, మార్చి 22(వార్త సంధ్య ) :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నర్మెట్ట గ్రామం, నంగనూరు మండలం, సిద్దిపేట జిల్లా తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆయిల్ రిఫైనింగ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంథని మండల,పట్టణ రైతులు,నాయకులు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి నాయకులు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఉదరి శంకర్, కవటి భూమయ్య మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట -- నాటడం నుండి కోత వరకు పూర్తి మార్గదర్శకలు తెలిపారన్నారు. వివిధ పంటలపై అవగాహన కలిపించారు.పంటల సాగులో ఉపయోగించే సామగ్రి వివరాలు,ఆధునిక సాంకేతిక పద్ధతులు,డ్రోన్ టెక్నాలజీ, ఫెర్టిగేషన్ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజ్యం చేయడమే ప్రథమ లక్ష్యమని రైతులకు అందుకు గాను ఎన్నికల హామీలు రైతులకు ఇచ్చినటువంటి సన్న వడ్లకు 500 రూపాయలు వారి యొక్క ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా వారి యొక్క ముడి సరుకులను కొనుగోలుకు ఎరువులకు ఇతర ఖర్చులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల,పట్టణ రైతులు నాయకులు పాల్గొన్నారు.

# అమెరికా మాపై దాడి చేస్తే, మేం భారత్ పై బాంబులు వేస్తాం



**పాక్ మాజీ రాయబారి**

పాకిస్థాన్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ అమెరికా తమ దేశంపై దాడి చేస్తే, అందుకు ప్రతీకారంగా తాము భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించారు. ఢిల్లీ, ముంబై నగరాలపై బాంబు దాడులకు దిగుతామని ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.ఓ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... "అమెరికా మాపై దాడి చేస్తే, మేం వెంటనే భారత్‌పై దాడి చేయాలి. ముంబై, ఢిల్లీలను వదిలిపెట్టం. ఆ తర్వాత ఏం జరుగుతుందో చూద్దాం" అని పేర్కొన్నారు. తమ దేశ అణు సంపదను లక్ష్యంగా చేసుకున్నా ఇదే తరహా ప్రతిస్పందన ఉంటుందని అన్నారు. అయితే, ఇది దాదాపు అసాధ్యమైన సందర్భమని అంగీకరిస్తూనే, దీనిని 'వ్యూహాత్మక ఉన్మాదం'గా అభివర్ణించడం గమనార్హం.2014 నుంచి 2017 వరకు భారత్‌లో పాకిస్థాన్ హైకమిషనర్‌గా పనిచేసిన బాసిత్ నుంచి ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు రావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఈ సమయంలో భారత్‌ను అనవసరంగా వివాదంలోకి లాగుతూ బాసిత్ మాట్లాడటంపై సోషల్ మీడియాలో భారతీయులు తీవ్రంగా మండిపడుతున్నారు.పాక్ అధికారులకు తమ సమస్యలను పక్కనపెట్టి భారత్‌ను బెదిరించడం అలవాటుగా మారిందని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు.

# యాసంగి సీజన్‌కు రైతు భరోసా నిధుల విడుదల సీఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో , మార్చి 22 (వార్త సంధ్య):** రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్టలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, యాసంగి సీజన్‌కు పెట్టుబడి సాయంగా రైతు భరోసా మొదటి విడత నిధులను విడుదల చేశారు.ఈ సందర్భంగా నంగునూరు మండలం నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని సుమారు 70 లక్షల మంది రైతులకు రూ.9,000 కోట్లను విడతల వారీగా 45 రోజుల్లో వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. మొదటి విడతగా రూ.3,590 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.రైతులు పంట మార్పిడి చేపట్టి కూరగాయలు, జొన్నలు తదితర పంటలను పండించాలని సీఎం సూచించారు.ఇదిలా ఉండగా, రంగారెడ్డి జిల్లాలోని 58 రైతు వేదికల్లో ఈ కార్యక్రమాన్ని వి.సి యూనిట్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసి రైతులు వీక్షించారు. తలకొండపల్లి, మాడుగుల, ఆమనగల్, కేశంపేట్, షాబాద్ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది రైతులను నాలుగు బస్సుల ద్వారా నర్మెట్టకు తరలించి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూపించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఉష, ఉద్యాన శాఖ అధికారి సురేష్ అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదిక వద్ద రైతులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. జిల్లాలోని 2,89,448 మంది రైతులకు ఎకరానికి రూ.6,000 చొప్పున మొత్తం రూ.137.11 కోట్లు మొదటి విడతగా సోమవారం వారి ఖాతాల్లో జమ కానున్నట్లు అధికారులు తెలిపారు.రైతులు ఈ నిధులను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల సూచనలు పాటించి లాభదాయకమైన వ్యవసాయం చేయాలని అధికారులు సూచించారు.



# 25 ఏళ్లుగా అధికారంలో ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు.పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సీఎంగా, పీఎంగా అత్యధిక కాలంనరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లురాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.



## ఒక్క క్లిక్‌తో ఖాతా ఖాళీ ఏపీకే ఫైల్స్‌పై ఏపీ డీజీపీ తీవ్ర హెచ్చరిక

యాండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా హెచ్చరించారు. ముఖ్యంగా 'ఏపీకే ఫైళ్ల' రూపంలో వస్తున్న కొత్త తరహా సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని కోరుతూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.సైబర్ నేరగాళ్లు ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని డీజీపీ తెలిపారు. 'గ్యాస్ కనెక్షన్ రీ-కేవైసీ చేయాలని, ప్రభుత్వ పథకాలకు అర్హులయ్యారని నమ్మించి ఏపీకే ఫైళ్లు డౌన్‌లోడ్ చేయిస్తారు. ఆ తర్వాత మీ వ్యక్తిగత, బ్యాంకు వివరాలు సేకరించి ఫోన్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటారు. వెంటనే బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు మొత్తం కాజేస్తారు' అని ఆయన వివరించారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో వచ్చే ఏపీకే ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఒకసారి ఈ ఫైల్స్ ఇన్‌స్టాల్ చేస్తే ఫోన్‌లోని ఎస్ఎంఎస్‌లు, కాంటాక్టులు, పాస్‌వర్డ్‌లు నేరగాళ్ల చేతికి చిక్కుతాయన్నారు.పొరపాటున ఎవరైనా ఇలాంటి మాల్వేర్ ఇన్‌స్టాల్ చేస్తే వెంటనే ఫోన్‌ను రీబూట్ చేయాలని సూచించారు. అలాగే, ఫోన్ సెట్టింగ్స్‌లో 'ఇన్‌స్టాల్ ఫ్రమ్ అన్నోన్ సోర్సెస్' ఆప్షన్‌ను డిజేబుల్ చేసుకోవడం సురక్షితమని తెలిపారు. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో ఎవరైనా వీడియో కాల్ చేసి బెదిరిస్తే భయపడవద్దని, మన దేశ చట్టాల్లో అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ఎవరైనా మోసపోయినట్లు గుర్తిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏప్రిల్ 1 నుంచి బ్యాంకు ఏటీఎమ్, యూపీఐ వాడకంలో కీలక మార్పులు!



ఏప్రిల్ 1వ తేదీ నుంచి పలు బ్యాంకులు తమ నిబంధనల్లో కీలక మార్పులు తీసుకువస్తున్నాయి. ముఖ్యంగా ఏటీఎమ్ నగదు ఉపసంహరణ, యూపీఐ లావాదేవీలకు సంబంధించి ఈ కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వంటివి తమ కస్టమర్ల కోసం కొత్త మార్గదర్శకాలను ప్రకటించాయి. ఈ మార్పుల గురించి వినియోగదారులు ముందే తెలుసుకోవడం ద్వారా అనవసర చార్జీలను నివారించుకోవచ్చు.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన ఏటీఎమ్ లావాదేవీల లెక్కింపు విధానంలో మార్పు చేసింది. ఇప్పటివరకు డెబిట్ కార్డు ద్వారా ఏటీఎమ్‌లో తీసిన నగదును మాత్రమే ఉచిత లావాదేవీల పరిమితిలో లెక్కించేవారు. కానీ ఏప్రిల్ 1 నుంచి యూపీఐ యాప్‌ల ద్వారా చేసే నగదు ఉపసంహరణలను కూడా ఈ కోటాలోనే పరిగణిస్తారు. హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎమ్‌లలో నెలకు 5 సార్లు, ఇతర బ్యాంకుల ఏటీఎమ్‌లలో (మెట్రోలలో 3, నాన్-మెట్రోలలో 5) ఉచితంగా నగదు తీసుకోవచ్చు. ఈ పరిమితి దాటితే ప్రతి లావాదేవీకి రూ.23తో పాటు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.మరోవైపు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కొన్ని డెబిట్ కార్డులపై రోజువారీ నగదు ఉపసంహరణ పరిమితిని తగ్గించింది. రిస్క్ మేనేజ్ మెంట్, కార్డుల వినియోగం తీరు తెన్నుల్లో ఏకీకృత విధానం కోసం ఈ మార్పులు చేసినట్లు సమాచారం. తాజా రూల్స్ ప్రకారం.. పీఎన్‌బీ కస్టమర్లు తమ డెబిట్ కార్డు రకాన్ని బట్టి రోజుకు గరిష్ఠంగా రూ.50 వేల నుంచి రూ.75 వేల వరకూ నగదును తీసుకోవచ్చు. గతంలో 1 లక్షల వరకూ నగదు ఉపసంహరణకు అనుమతి ఉన్న కార్డుల పరిమితిలో కూడా కోత పడింది.ఇక జియో పేమెంట్స్ బ్యాంక్ తన కస్టమర్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద నగదు తీసుకునే కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. అలాగే, ఏప్రిల్ 1 నుంచి రూపే ప్లాటినం డెబిట్ కార్డులపై ఉచిత




ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే, వినియోగదారులు నిర్దేశిత మొత్తంలో ఖర్చు చేయాలనే కొత్త నిబంధనను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పీసీఐ) తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో, కస్టమర్లు తమ బ్యాంకుల తాజా నిబంధనలను తెలుసుకొని తదనుగుణంగా వ్యవహరించడం మంచిది.

# ఇరాన్‌పై జీ7 దేశాల కన్నెర్ర

**అణ్వాయుధాలు సమకూర్చుకోవద్దని వార్నింగ్**

మధ్యప్రాచ్యంలోని పలు దేశాల్లో పౌరులు, కీలక మౌలిక సదుపాయాలపై ఇరాన్ చేస్తున్న దాడులను జీ7 దేశాల కూటమి తీవ్రంగా ఖండించింది. ఇరాన్, దాని అనుబంధ వర్గాలు చేస్తున్న ఈ అన్యాయమైన దాడులను ఎదుర్కొంటున్న ప్రాంతీయ భాగస్వామ్య దేశాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా దేశాల విదేశాంగ మంత్రులతో పాటు యూరోపియన్ యూనియన్ ఉన్నత ప్రతినిధి సంయుక్త ప్రకటన విడుదల చేశారు.బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, జోర్డాన్, ఇరాక్‌లలో పౌరులు, ఇంధన మౌలిక వసతులపై ఇరాన్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యపూరిత దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని జీ7 కూటమి స్పష్టం చేసింది. ఇరాన్ చర్యలు కేవలం లక్షిత దేశాలకే కాకుండా, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు కూడా పెను ముప్పుగా పరిణమిస్తున్నాయని హెచ్చరించింది. ఇలాంటి దాడులన్నింటినీ తక్షణమే, బేషరతుగా నిలిపివేయాలని డిమాండ్ చేసింది.హార్మూజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల భద్రత, ప్రపంచ సరఫరా వ్యవస్థల పరిరక్షణ చాలా ముఖ్యమని జీ7 దేశాలు నొక్కి చెప్పాయి. ఇరాన్ లేదా దాని అనుబంధ వర్గాల దాడులను ఎదుర్కొంటున్న దేశాలకు తమ భూభాగాలను, పౌరులను రక్షించుకునే హక్కు ఉందని, వారి భద్రత, సార్వభౌమత్వానికి తమ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చాయి.ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని పొందకూడదని పునరుద్ఘాటించిన జీ7 కూటమి.. తన బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాన్ని, ప్రాంతంలో అస్థిరత సృష్టించే కార్యకలాపాలను తక్షణం నిలిపివేయాలని పిలుపునిచ్చింది.

## ఇజ్రాయెల్ అణు కేంద్రంపై ఇరాన్ భీకర దాడి

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు తీవ్రస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్‌లోని కీలకమైన డిమోనా అణు పరిశోధన కేంద్రమే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో భీకర దాడికి పాల్పడింది. తమపై గతంలో జరిగిన దాడులకు ప్రతీకారంగానే ఈ చర్య చేపట్టినట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దాడుల ధాటికి డిమోనా, ఆరాద్ పట్టణాల్లో 100 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది.ఇజ్రాయెల్ అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ఛేదించుకుని ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు అణు కేంద్రం సమీపంలో పడటంతో ఆ ప్రాంతంలో భారీ పేలుళ్లు సంభవించాయి. అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకోవడంతో అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది మరింత విధ్వంసానికి దారితీయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ఈ పరిణామంతో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన భద్రతా కేబినెట్‌తో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇరాన్‌లోని ప్రధాన చమురు, అణు కేంద్రాలపై ప్రతిదాడికి ఇజ్రాయెల్ వైమానిక దళం సిద్ధమవుతున్నట్లు అల్ జజీరా, రాయిటర్స్ వంటి అంతర్జాతీయ వార్తా సంస్థలు నివేదించాయి. ఈ దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



## కీరదోస ఎలా తినాలి తొక్క తీశా తీయకుండానా



సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది.. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.

**1 / 5**

సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**2 / 5**

కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు.

**3 / 5**

అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది. అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది.

**4 / 5**

దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి. దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి.

## బండి మీద బజ్జీలు, పునుగులు మీ ఫేవరెట్టా ఈ 3 వ్యాధులు రావడం గ్యారెంటీ



రోడ్డు పక్కన బజ్జీలు, పునుగులు తినడం చాలా మందికి అలవాటు అయినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు రుచికరమైనవి అయినా, వాటి తయారీలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవు. స్వల్పకాలిక సమస్యలైన ఫుడ్ పాయిజనింగ్ నుండి దీర్ఘకాలిక సమస్యలైన గుండె జబ్బుల వరకు ప్రమాదాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా తినేవారిలో ఈ 3 రకాల వ్యాధుల ప్రమాదం తప్పదు.. రోడ్డు పక్కన స్టాళ్లలో విక్రయించే బజ్జీలు, పునుగులు రుచికరమైనవి, సరసమైనవి అయినప్పటికీ, వీటిని తరచూ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ఆహారాలు తయారీలో ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు, పరిశుభ్రత స్థాయిలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ ఆర్టికల్‌లో రోడ్డు పక్కన వేసే బజ్జీలు, పునుగులు తినడం వల్ల కలిగే సంభావ్య సమస్యలను వివరిస్తాము.

### పరిశుభ్రత లేకపోవడం వల్ల సమస్యలు

రోడ్డు పక్కన స్టాళ్లలో తరచూ పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. ఉపయోగించే నీరు, వంట సామగ్రి, చేతులు శుభ్రంగా లేకపోతే, బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంలో కలుస్తాయి. ఇవి ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, డయేరియా, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో, హెపటైటిస్ %ూ%, సాల్మోనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు.

### నూనె నాణ్యత వల్ల ఆరోగ్య సమస్యలు

బజ్జీలు, పునుగులు వేయడానికి ఉపయోగించే నూనె తరచూ పదేపదే వేడి చేయబడుతుంది. ఇలా చేయడం వల్ల నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్, ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి, ఇవి గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థాయిల పెరుగుదలకు కారణమవుతాయి. అలాగే, నాణ్యత లేని లేదా కల్తీ నూనె ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడి వంటివి ఎదురవుతాయి.

### అధిక కేలరీలు, ఊబకాయం

బజ్జీలు, పునుగులు పాత నూనెలో వేయబడతాయి, ఇవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి. తరచూ ఈ ఆహారాలను తినడం వల్ల ముఖ్యంగా మూడు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవే బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఆహారాలలో ఉండే అధిక కొవ్వు, ఉప్పు రక్తపోటు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి.

### జీర్ణ సమస్యలు

ఈ ఆహారాలు తరచూ బరువైనవి, జీర్ణం కావడానికి సమయం పడతాయి. అధిక నూనె, మసాలాల వాడకం వల్ల అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు రావచ్చు. కొన్ని స్టాళ్లలో వాడే మైదా, కల్తీ పదార్థాలు జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి.

### అలర్జీలు, ఆహార సున్నితత్వం

రోడ్డు పక్క స్టాళ్లలో ఉపయోగించే పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా లేదా నాణ్యమైనవిగా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో, కల్తీ రంగులు, సంరక్షణ పదార్థాలు లేదా అస్వచ్ఛమైన పదార్థాలు అలర్జీలకు కారణమవుతాయి. ఇవి చర్మంపై దద్దుర్లు, శ్వాస సమస్యలు లేదా ఆహార సున్నితత్వ లక్షణాలను కలిగించవచ్చు.

## మర్చిపోకుండా ఉండేందుకు జపనీస్ వాడే మైండ్ ట్రిక్స్ తెలిస్తే షాకవ్వాల్సిందే



తెలివితేటలు, క్రమశిక్షణ వంటి పదాలు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది జపాన్ దేశమే. వీరి ఇంటిలిజెన్స్ ను ఉపయోగించి చేసే తయారు చేసే టెక్నాలజీకి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అయితే, వీరు ఏ విషయాన్నైనా మర్చిపోకుండా ఎలా గుర్తుపెట్టుకుంటారు అనేది అంతుచిక్కని విషయం. అందుకోసం వీరు కొన్ని టెక్నిక్స్ ను ఉపయోగిస్తారట. వీటివల్లే వారు అంత తెలివిగా ఉంటారంటారు. అవేంటో చూద్దాం. మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచేందుకు షిచిడా పద్ధతి ఉపయోగపడుతుంది. ఈ విధానంలో సమాచారాన్ని రంగుల బొమ్మలు లేదా కథల రూపంలో ఊహించుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక జాబితాను గుర్తుంచుకోవాలంటే, దానిని ఒక సజీవ కథగా మార్చి, మెదడు సృజనాత్మక భాగాన్ని ఉత్తేజపరచడం ద్వారా గుర్తుంపు సులభమవుతుంది. ఈ పద్ధతి జపాన్ విద్యా విధానాల్లో విస్తృతంగా ఉపయోగిస్తుంటారు.ఎన్-బ్యాక్ టెక్నిక్‌ట ఎన్-బ్యాక్ టెక్నిక్ మెదడు గుర్తుంచుకునే సామర్థ్యాన్ని, ఏకాగ్రతను పెంచే మానసిక వ్యాయామం. ఈ పద్ధతిలో ఒక వరుసలోని అంశాలను కొన్ని దశల ముందు నుంచి గుర్తుచేసుకోవాలి. ఉదాహరణకు, రెండు లేదా మూడు అంశాల ముందు ఉన్న వాటిని గుర్తుంచుకోవడం. ఈ విధానం ద్వారా క్రమంగా మెదడు పనితీరు మెరుగుపడి, సమాచారాన్ని త్వరగా గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది.

### చంకింగ్ (కాంజీ నేర్చుకునే శైలి)

సంక్లిష్ట సమాచారాన్ని చిన్న, సులభమైన భాగాలుగా విభజించడం చంకింగ్ పద్ధతి యొక్క ప్రధాన ఉద్దేశం. జపాన్ కాంజీ అక్షరాలను నేర్చుకునే విధానం నుంచి ఈ టెక్నిక్ పుట్టింది. ఉదాహరణకు, ఒక పెద్ద సంఖ్యను గుర్తుంచుకోవాలంటే, దానిని చిన్న సమూహాలుగా విభజించి నేర్చుకోవడం ద్వారా మెదడుకు సులభతరం అవుతుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంలో సహాయపడుతుంది.

### స్పేస్డ్ రిపిటీషన్

సమాచారాన్ని దీర్ఘకాలం గుర్తుంచుకోవడానికి స్పేస్డ్ రిపిటీషన్ అనేది ఒక శక్తివంతమైన పద్ధతి. ఈ టెక్నిక్‌లో సమాచారాన్ని నిర్దిష్ట వ్యవధులలో (ఉదాహరణకు, 1 రోజు, 3 రోజులు, 7 రోజులు) పునరావృతం చేయడం జరుగుతుంది. భాషా నేర్చుకోవడంలో ఈ పద్ధతి ఎక్కువగా ఉపయోగించబడుతుంది. క్రమం తప్పకుండా పునరావృతం చేయడం వల్ల మెదడు సమాచారాన్ని బలంగా నిలుపుకుంటుంది.

### మైండ్ మ్యాపింగ్ (బుజాన్ శైలి)

మైండ్ మ్యాపింగ్ అనేది సమాచారాన్ని దృశ్య రూపంలో రూపొందించే పద్ధతి. ఒక కేంద్ర ఆలోచన చుట్టూ సంబంధిత విషయాలను చిత్రం లేదా రేఖాచిత్రం రూపంలో అనుసంధానం చేయడం ద్వారా ఈ టెక్నిక్ పనిచేస్తుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంతో పాటు, దానిని సులభంగా గుర్తుంచుకోవడంలో సహాయపడుతుంది. జపాన్ విద్యార్థులు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

### పురుసాటో జ్ఞాపక టెక్నిక్

పురుసాటో టెక్నిక్ సమాచారాన్ని మనసుకు సుపరిచితమైన స్థలాలు లేదా వ్యక్తిగత జ్ఞాపకాలతో అనుసంధానం చేసే పద్ధతి. ఉదాహరణకు, మీ సొంత ఊరిలోని ఒక ప్రదేశంతో సమాచారాన్ని జోడించడం ద్వారా భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచుకోవచ్చు. ఈ భావోద్వేగ అనుబంధం మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచడంలో సహాయపడుతుంది.

## బరువు తగ్గడానికి డైట్ చేస్తున్నాం పొరపాటున కూడా్లా తొద్దు



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అధిక బరువు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో బరువు తగ్గేందుకు తినే ఆహారం విషయంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. స్పెషల్ డైట్ ని ఫాలో అవుతారు. డైట్ లో పండ్లు తినడం ఆరోగ్యకరమైనదని భావిస్తారు. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి ఉపయోగపడవు. డైటింగ్ చేస్తున్నప్పుడు మీ డైట్‌లో ఏ పండ్లను చేర్చుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం.. బరువు తగ్గడానికి డైటింగ్ ప్రారంభించినప్పుడు మొదట తినే ఆహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడంపై దృష్టి పెడతారు. అందులో పండ్లను ఆరోగ్యకరమైన ఎంపికగా భావించి ప్రతిరోజూ వాటిని తినడం ప్రారంభిస్తారు. పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాదు శరీరానికి మేలు చేసే ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి సహాయపడవని మీకు తెలుసా? అవును కొన్ని పండ్లలో సహజ చక్కెర , కేలరీలు ఉంటాయి. అవి మీ బరువు తగ్గించే ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయి. తరచుగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నామని భావిస్తూ కొన్ని రకాల పండ్లను తీసుకుంటారు. ఈ రోజు డైటింగ్ చేసేవారు ఏ ఏ పండ్లకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం..

అరటిపండ్లు: అరటిపండ్లలో అధిక మొత్తంలో చక్కెర, కేలరీలు ఉంటాయి. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 100-120 కేలరీలు, అధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఎవరైనా డైటింగ్ చేస్తుంటే శరీరంలో కేలరీల సమతుల్యతను పాడు చేస్తుంది.

ద్రాక్ష: ఇవి తియ్యగా ఉంటాయి. వీటిలో చాలా సహజ చక్కెర ఉంటుంది. వీటిని ఎక్కువ పరిమాణంలో తింటే బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అలాగే ఇవి త్వరగా జీర్ణమవుతాయి. కనుక మీకు త్వరగా ఆకలి అనిపిస్తుంది. అతిగా తినే అవకాశం ఉంది.

అజర్‌బైజాన్, టర్కీదేశాలను బహిష్కరించాలని భారతీయులు పిలుపు..

పుచ్చకాయ: పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా పుచ్చకాయలో ఎక్కువగా ఉంటుంది. దీని అర్థం ఇది త్వరగా చక్కెరగా మారుతుంది. ఇన్సులిన్ స్పైక్‌లకు కారణమవుతుంది. కనుక పుచ్చకాయ బరువు తగ్గడాన్ని అడ్డుకుంటుంది.


మామిడి పండు: సాధారణ డైట్ తీసుకునే వారికి వేసవి పండ్లు తగినవి కావు. మామిడి పండ్లలో చాలా సహజ చక్కెర, కేలరీలు ఉంటాయి. ముఖ్యంగా పండిన మామిడి పండ్లు బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మది చేస్తాయి. కనుక వీలైతే, వీటిని డైట్ చేసేవారు దూరం పెట్టండి.

పైనాపిల్: పైనాపిల్‌లో కూడా అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ ఉంటుంది. ఎవరైనా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే పరిమిత పరిమాణంలో తినండి. దీనిని భారీ మొత్తంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

ఏ పండ్లు తినాలంటే

డైటింగ్ చేస్తున్నప్పుడు అన్ని రకాల పండ్లను మానేయాల్సిన అవసరం లేదు. పండ్లను తెలివిగా ఎంచుకుని తినాలి. డైటింగ్ చేస్తున్నప్పుడు ఆపిల్, బొప్పాయి, జామ, బెర్రీలు, నేరేడు పండ్లను తినవచ్చు. వీటిలో కేలరీలు తక్కువగా..ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

## కంటి దురద ఈ వ్యాధికి ప్రారంభ సంకేతం బీ కేర్ ఫుల్ బ్రదర్



వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని.. ఇటీవలి కాలంలో కళ్ళు దురద సాధారణ సమస్యగా మారింది. వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కళ్ళు దురదకు కారణమేమిటి? వాటిని నివారించడానికి ఇక్కడ కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**అలెర్జీ**

దుమ్ము లేదా ఇతర అలెర్జీ కారకాలు కళ్ళలో దురద, ఎరుపు, నీరు కారడానికి కారణమవుతాయి.

**పొడి కళ్ళు**

కళ్ళు తగినంత నీటిని ఉత్పత్తి చేయనప్పుడు లేదా కన్నీళ్లు చాలా త్వరగా పొడి బారినప్పుడు దురదగా మారుతాయి. స్క్రీన్‌ల ముందు ఎక్కువ సమయం గడపడం, ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించడం లేదా తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం గడపడం వల్ల కూడా ఇది సంభవించవచ్చు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**కంటి ఇన్ఫెక్షన్**

కండ్లకలక వంటి బాక్టీరియల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్లు దురద, కళ్ళు ఎర్రబడటానికి కారణమవుతాయి.

**కాంటాక్ట్ లెన్సులు**

కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, ఎక్కువసేపు వాటిని ధరించడం వల్ల కళ్ళు దురద లేదా అసౌకర్యంగా ఉంటాయి.


పర్యావరణ కారకం కాలుష్యం, పొగ లేదా ఇతర రసాయనాలు కళ్ళను చికాకు కలిగిస్తాయి. వేసవి ఎండ వేడి లేదా శీతాకాలపు చల్లని గాలి కళ్ళ చికాకు, దురదకు కారణమవుతాయి.

**మందుల దుష్ప్రభావాలు**

కొన్ని మందులు కళ్ళు ఎండిపోయి దురదకు కారణమవుతాయి. బ్లెఫారిటిస్ (కనురెప్పల వాపు), తామర లేదా థైరాయిడ్ సంబంధిత సమస్యలు కూడా కళ్ళ దురదకు కారణమవుతాయి. కొన్ని సందర్భాల్లో డయాబెటిస్ లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు కూడా కళ్ళను ప్రభావితం చేస్తాయి. కొన్నిసార్లు వేడి వస్తువులను తిన్న తర్వాత కూడా దురద, కళ్ళు ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సందర్భంలో పుష్కలంగా నీరు తాగడం, టీ- కాఫీ వంటి పానీయాలు తీసుకోకపోవడం మంచిది. సమస్య తీవ్రమైతే వైద్యుడిని తప్పనిసరిగా కలవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

## ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా ఇకపై పారేయకండి ఇలా వాడితే బోలెడన్ని లాభాలు



నిమ్మకాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ తాజా నిమ్మకాయల కంటే ఎండిన నిమ్మకాయలలో ఎక్కువ పోషకాలు ఉంటాయని మీకు తెలుసా? అవును.. ఎండిన నిమ్మకాయల్లో విటమిన్ సి , ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయట. ఈ పోషకాలు శరీర ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అందుకే మీరు ఇంట్లో ఎండిన నిమ్మకాయలను పారేస్తుంటే.. ఈరోజే వాటిని పారేయడం మానేయండి. ఎందుకంటే ఎండిన నిమ్మకాయ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా? ఇకపై పారేయకండి.. ఇలా వాడితే బోలెడన్ని లాభాలు.. ఎండిన నిమ్మకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, పేగు సంబంధిత రుగ్మతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. వాతావరణంలోని మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఎండిన నిమ్మకాయలను తక్కువ మొత్తంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ అంశాలు మన చర్మానికి మంచివి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం శుభ్రంగా, ప్రకాశవంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న మచ్చలు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయలలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా ఆకలి తగ్గుతుంది. అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు సహజ నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. అవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణ రసాయనాలను కూడా అందిస్తాయి.

### దీన్ని ఎలా తినాలి?

ఎండిన నిమ్మకాయలను నేరుగా తినవచ్చు లేదా చాట్స్‌లో లేదా ఇతర వంటకాలకు జోడించడం ద్వారా తినవచ్చు. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!

గమనిక: ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
RNI TGTEL/25/A5065



# 2047 నాటికి సంపన్న దేశంగా భారత్

**అమెరికన్ మ్యాగజైన్ రిపోర్ట్**

**దేశ వృద్ధి ప్రయాణం గురించి కీలక రిపోర్ట్ రిలీజ్-2047 నాటికి భారత్‌కు సంపన్న దేశంగా మారే సామర్థ్యం ఉందని వెల్లడి**



భారతదేశ ఆర్థిక వృద్ధి గురించి కీలక నివేదిక విడుదలైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళు పూర్తయ్యే (2047) నాటికి భారత్‌కు సంపన్న దేశంగా మారే సామర్థ్యం ఉందని అమెరికా మ్యాగజైన్ 'వాషింగ్టన్ ఎగ్జామినర్' తన నివేదికలో పేర్కొంది. ప్రపంచదేశాలు ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా భారత్‌ను పరిగణిస్తున్నాయని వెల్లడించింది.వాషింగ్టన్ ఎగ్జామినర్ నివేదిక ప్రకారంగత రెండు దశాబ్దాలుగా భారత్ బలమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. 2003 నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ సగటు వార్షిక వృద్ధి రేటు 7శాతానికి పైగా ఉంది. రాబోయే 20 ఏళ్ల పాటు ఇదే జోరు కొనసాగితే దేశ తలసరి జీడీపీ 15,000 డాలర్లను దాటేస్తుంది. ఈ క్రమంలో భారత్ అధిక ఆదాయ స్థాయిని దాటేస్తుంది. ఇంతటి స్థాయిలో స్థిరమైన వృద్ధి సాధించడం వల్ల బ్రెజిల్, దక్షిణాఫ్రికా, తుర్కియే వంటి ఆర్థిక వ్యవస్థలను స్తంభింపజేసిన మధ్య ఆదాయ ట్రాప్‌ను (మిడిల్ ఇన్‌కమ్ ట్రాప్) భారత్ దాటేయగలదు.అవే భారత వృద్ధి అవకాశాలను పెంచుతున్నాయ్!జనాభా, పెరుగుతున్న సాంకేతికత, పాలసీలు వంటివి భారత వృద్ధి అవకాశాలకు మద్దతునిస్తున్నాయి. యువ జనాభా భారత్‌కు అతిపెద్ద బలం. అమెరికా, చైనాల కంటే భారత్‌లో ఎక్కువ యువత ఉంది. రాబోయే దశాబ్దాలలో పెద్ద సంఖ్యలో యువత శ్రామిక శక్తిలో ప్రవేశిస్తారు. ఇది ఉత్పాదకతను పెంచుతుంది. ఈ జనాభా ధోరణి బలమైన దేశీయ మార్కెట్‌కు మద్దతు ఇస్తుంది. వృద్ధి కోసం ఎగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఈ క్రమంలో దేశంలో రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ కారిడార్ల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. మరింత సమర్థవంతమైన రవాణా వ్యవస్థ సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుంది. అంతేకాకుండా దేశీయ ఆర్థిక వ్యవస్థ విస్తరణకు మద్దతు ఇస్తుంది.అలాగే సరఫరా గొలుసులలో జరిగిన ప్రపంచవ్యాప్త మార్పులు భారత్‌కు అనుకూలంగా పనిచేస్తున్నాయని 'వాషింగ్టన్ ఎగ్జామినర్' తన నివేదికలో పేర్కొంది. "వెస్ట్రన్ కంపెనీలు ముఖ్యంగా అమెరికాకు చెందినవి తమ కార్యకలాపాలను చైనా నుంచి భారత్‌కు తరలిస్తున్నాయి. యాపిల్ వంటి అగ్ర సంస్థలు భారత్‌లో తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. దేశ వృద్ధి పయనంలో సాంకేతికత మరో కీలకమైన స్తంభం. దేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాలు లక్షలాది మందిని ఆర్థిక వ్యవస్థలోకి తీసుకువచ్చాయి. ఈ డిజిటల్ విస్తరణ పన్ను రాబడులను పెంచడానికి సాయపడుతుంది. అలాగే చిన్న వ్యాపారులు నిధులను పొంది తమ కార్యకలాపాలను విస్తరించుకోవడానికి వీలు కల్పిస్తోంది." నివేదికలో స్పష్టం చేసింది.స్టార్టప్ ఎకోసిస్టమ్, ఫైనాన్షియల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఈ-కామర్స్ వంటి రంగాలలో భారత్ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోందని 'వాషింగ్టన్ ఎగ్జామినర్' తన నివేదికలో వెల్లడించింది. ఈ పరిణామాలు భారత్ అధిక విలువ గల ఆర్థిక కార్యకలాపాల వైపునకు పయనించడానికి సహాయపడుతున్నాయని స్పష్టం చేసింది. అయితే ఇన్ని బలాలు ఉన్నప్పటికీ భారత్ ముంగిట కొన్ని సవాళ్లు మిగిలే ఉన్నాయని పేర్కొంది. అధికార యంత్రాంగంలోని అసమర్థతలు, అవినీతి, రాజకీయ విభజనలు వంటి సమస్యలు భారత్‌కు ఇబ్బందిగా మారాయని వెల్లడించింది. అయితే భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దీర్ఘకాలిక వృద్ధికి మద్దతుగా పన్నుల విధానం, న్యాయ వ్యవస్థ, విద్య వంటి రంగాలలో క్రమంగా సంస్కరణలను ప్రారంభించిందని పేర్కొంది.వాషింగ్టన్ ఎగ్జామినర్ నివేదిక ప్రకారంనిరంతర పెట్టుబడులు, కార్మిక శక్తిని విస్తరించడం, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశాలు అధిక ఆదాయ హోదాకు మారగలవని చారిత్రక ధోరణులు తెలియజేస్తున్నాయి. ఈ మూడు లక్షణాలు భారత్‌కు ఉన్నాయి. ప్రపంచ టెక్నాలజీ సంస్థలు, ప్రధాన ఆర్థిక సంస్థలు భారత వృద్ధి గాథకు ఎక్కువగా మద్దతు ఇస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా భారత స్టాక్ మార్కెట్ బలమైన పనితీరు కనబరుస్తోంది. సగటున ఏడాదికి 15శాతం వార్షిక రాబడిని అందిస్తోంది. ఇది రాబోయే సంవత్సరాల్లో భారత్ ఒక ప్రధాన ఆర్థిక, రాజకీయ శక్తిగా ఆవిర్భవించగలదనే అంచనాలను మరింత బలపరుస్తోంది.

# వాణిజ్య సిలిండర్ల సరఫరాను 20 శాతం పెంచిన కేంద్రం

**వాణిజ్య సిలిండర్ల సరఫరాపై కేంద్రం కీలక నిర్ణయం**

**హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, క్యాంటీన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన**

**ఎల్లుండి నుంచి సిలిండర్లు సరఫరా చేస్తామని కేంద్రం ప్రకటన**

వాణిజ్య సిలిండర్ల సరఫరాపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను 20 శాతం పెంచినట్లు తెలిపింది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాసింది. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో వంట గ్యాస్ సరఫరాకు సంబంధించి గృహ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని గతంలో పేర్కొన్న కేంద్రం, ఇప్పుడు హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, క్యాంటీన్లకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా చాలా హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాలు, క్యాంటీన్లు మూతపడటంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, వలస కూలీలకు ఉచితంగా 5 కిలోల గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఎల్లుండి నుంచి వాటిని సరఫరా చేస్తామని ప్రకటించింది.వాణిజ్య సిలిండర్ కేటాయింపును పెంచుతూ కేంద్రం నిర్ణయంపశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్‌లో ఇంధన సరఫరాలపై తాత్కాలిక ఒత్తిడి ఏర్పడింది. ఈ ప్రభావంతో ముఖ్యంగా వాణిజ్య సిలిండర్ సరఫరాలు తగ్గుముఖం పట్టడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అయితే ఆ పరిస్థితులు ప్రస్తుతం సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో వాణిజ్య సిలిండర్ కేటాయింపును మరింతగా పెంచుతూ కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. వాణిజ్య అవసరాలకు కేటాయించిన సిలిండర్లలో ముందుగా కోత విధించిన ప్రభుత్వం, ఆ తర్వాత దశలవారీగా వాటిని పునరుద్ధరించింది. తాజాగా మరో 20 శాతం అదనపు కేటాయింపును ఆమోదించింది. దీంతో మొత్తం వాణిజ్య సిలిండర్ కేటాయింపు 50 శాతానికి చేరింది. కాగా, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మంది చిరువ్యాపారులకు ఊరటను కలగనుంది.అదనపు కేటాయింపునకు కొన్ని షరతులుపశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో మొదట్లో గృహ వినియోగదారులకు ప్రాధాన్యతనిస్తూ వాణిజ్య సిలిండర్ సరఫరాలను తగ్గించారు. ఆ తరువాత పరిస్థితులు కొంత మెరుగుపడటంతో 20 శాతం సరఫరాను పునరుద్ధరించారు. అదనంగా 10 శాతం సరఫరాను రాష్ట్రాలు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) ప్రాజెక్టులను వేగవంతం చేస్తే మాత్రమే అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు మరో 20 శాతం పెంపుతో వాణిజ్య రంగానికి గణనీయమైన ఊరట లభించింది. అయితే ఈ అదనపు కేటాయింపుకు కొన్ని షరతులు విధించారు. వాణిజ్య సంస్థలు చమురు కంపెనీలతో నమోదు చేసుకోవాలి. అలాగే పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటేనే ఈ అదనపు కేటాయింపు సాధ్యమవుతుంది.సిలిండర్లు కొరత లేదు!ఇదిలా ఉండగా, దేశంలో గృహ వినియోగ సిలిండర్ సరఫరా స్థిరంగా ఉందని, పంపిణీ కేంద్రాల వద్దనుంచి ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం ఓ ప్రకటనలో



పేర్కొంది. సాధారణ డెలివరీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదేవిధంగా, ప్రజలు ఆందోళనలతో చేసే బుకింగ్స్ చాలా వరకు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. వినియోగదారులు సిలిండర్ కోసం పంపిణీ కేంద్రాల వద్ద అనవసరంగా గుమికూడవద్దని, హోం డెలివరీపై ఆధారపడాలని సూచించారు.మరోవైపు, సిలిండర్ సరఫరాల ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం సహజ వాయువు (పీఎన్‌జీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా వాణిజ్య రంగంలో పీఎన్‌జీ వినియోగం పెంచాలని రాష్ట్రాలకు సూచనలు జారీ చేసింది. నగర గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్‌లకు అనుమతులు త్వరగా మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.రిటైల్ అవుట్‌లెట్లలో ఎలాంటి ఇంధన కొరత లేదు!ఇక ఇంధన రంగంలో ఇతర అంశాలపైనా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. రిటైల్ అవుట్‌లెట్లలో ఎలాంటి ఇంధన కొరత నమోదు కాలేదని, ప్రజలు ఆందోళనతో కొనుగోళ్లు చేయవద్దని సూచించినట్లు పేర్కొంది. ఇంకా సరఫరా సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచడం, బుకింగ్ మధ్య వ్యవధిని పొడిగించడం, రాష్ట్రాలకు అదనపు కిరోసిన్ సరఫరా చేయడం వంటి చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపింది. దీనివల్ల ప్రజలకు ప్రత్యామ్నాయ ఇంధన అవకాశాలు లభిస్తాయని అధికారులు చెబుతున్నారు.

# వార్ ఎఫెక్ట్ పవర్ పెట్రోల్ ధర పెంపు ఎంతంటే

**దేశవ్యాప్తంగా పవర్/ప్రీమియం పెట్రోల్ ధరలు పెంపు**

**లీటర్‌కు రూ.2.09 నుంచి రూ.2.35 వరకు పెరిగిన రేట్లు**

**దేశవ్యాప్తంగా ప్రీమియం పెట్రోల్ ధరలు పెరిగాయి**




లీటర్‌కు రూ.2.09 నుంచి రూ.2.35 వరకు పెంచినట్లు చమురు మార్కెటింగ్ సంస్థలు వెల్లడించాయి. పారిశ్రామిక వినియోగదారులకు విక్రయించే బల్క్ డీజిల్ ధరను లీటరుకు సుమారు రూ. 22 పెంచాయి. ముఖ్యంగా హై ఆక్టేన్ పెట్రోల్ వినియోగదారులకు ఆ పెంపు ప్రభావం చూపనుంది. శుక్రవారం నుంచే సవరించిన ధరలు అమల్లోకి వచ్చాయి. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) తమ పవర్ పెట్రోల్ ధరను పెంచినట్లు ప్రకటించగా, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) స్పీడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) ఎక్స్‌పీ95 బ్రాండ్లకు కూడా ఇదే పెంపు వర్తించింది.అయితే సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయకపోవడం సామాన్యులకు కొంత ఊరట కలిగించే అంశంగా నిలిచింది. ప్రస్తుతం దేశంలో మూడు రకాల పెట్రోల్ అందుబాటులో ఉన్నాయి. సాధారణ పెట్రోల్, ప్రీమియం పెట్రోల్, హై ఆక్టేన్ ప్రీమియం పెట్రోల్ అనే విభాగాలుగా ఇవి వర్గీకరించబడుతున్నాయి. వీటిలో ప్రీమియం లేదా పవర్ పెట్రోల్ అధిక పనితీరు కోసం ఉపయోగిస్తారు. ముఖ్యంగా స్పోర్ట్స్ బైకులు, లగ్జరీ కార్లు, సూపర్ కార్లలో ఈ ఇంధనాన్ని వినియోగించడం ఎక్కువగా కనిపిస్తోంది.ఎక్కువ కంప్రెషన్‌ను తట్టుకోగలదుపెట్రోల్ నాణ్యతను ఆక్టేన్ విలువ ఆధారంగా నిర్ణయిస్తారు. సాధారణ పెట్రోల్ ఆక్టేన్ విలువ సుమారు 87 కాగా, ప్రీమియం పెట్రోల్ ఆక్టేన్ విలువ 91 వరకు ఉంటుంది. ఆక్టేన్ విలువ ఎక్కువగా ఉంటే ఇంధనం ఎక్కువ కంప్రెషన్‌ను తట్టుకోగలదు. దీని వల్ల ఇంజిన్ పనితీరు మెరుగుపడటంతో పాటు ఇంధన వినియోగం సమర్థవంతంగా ఉంటుంది. అలాగే ఇంజిన్‌లో కార్బన్ పేరుకుపోవడం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.గ్లోబల్ ఆయిల్ సరఫరాపై అనిశ్చితిఈ నేపథ్యంలో ప్రీమియం పెట్రోల్ వినియోగదారులకు ఖర్చు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎక్స్‌పీ95, స్పీడ్, పవర్ వంటి హై ఆక్టేన్ ఫ్యూయల్ వినియోగించే వాహనదారులు ప్రతి లీటరుపై అదనంగా రూ.2 వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని నగరాల్లో ఎక్స్‌పీ95 ధర రూ.100 దాటినట్లు సమాచారం. ప్రీమియం పెట్రోల్ ధరలు పెరగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలగా భావిస్తున్నారు. ఇటీవల పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంతో గ్లోబల్ ఆయిల్ సరఫరాపై అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగా ట్రేడవుతున్నాయి. దీని ప్రభావం భారతదేశం వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలపై స్పష్టంగా పడుతోంది.ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వాలు కూడా!అదేవిధంగా రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే పడిపోవడం కూడా ఇంధన దిగుమతులను మరింత ఖరీదుగా మారుస్తోంది. ఈ రెండు కారణాల వల్ల చమురు సంస్థలపై వ్యయభారం పెరిగింది. అయితే సాధారణ పెట్రోల్ ధరలను పెంచితే దాని ప్రభావం నేరుగా ప్రజలపై పడే అవకాశం ఉండటంతో, సంస్థలు ప్రీమియం పెట్రోల్ ధరలను మాత్రమే సవరించినట్లు తెలుస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు గత కొంతకాలంగా స్థిరంగా కొనసాగుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వాలు కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.ఈ నేపథ్యంలో విస్తృత వినియోగం ఉన్న సాధారణ ఇంధన ధరలను మార్చకుండా, తక్కువ వినియోగం ఉన్న ప్రీమియం సెగ్మెంట్‌లో మాత్రమే పెంపు చేపట్టినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, ఈ తాజా ధరల పెంపు ప్రభావం పరిమితంగానే ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ముడి చమురు ధరలు ఇంకా పెరిగితే సాధారణ ఇంధన ధరలపైనా ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతానికి మాత్రం ప్రీమియం పెట్రోల్ వినియోగదారులు మాత్రమే అదనపు భారం మోయాల్సి వస్తోంది.

# వారంలో 3రోజులు వర్క్ ఫ్రం హోం

**వాహన వేగంపై పరిమితి**

**ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఐఈఓ కీలక సూచనలు**

**ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు, వినియోగాన్ని తగ్గించాల్సిందే**

**ఉద్యోగులకు ప్రతివారం 3 వర్క్ ఫ్రం హోం పనిదినాలివ్వాలి**

**ప్రజారవాణా, కార్ పూలింగ్‌ను ప్రోత్సహించాలి**

**అత్యవసరాలకే ఎల్‌పీజీని వినియోగించాలి**

**ప్రపంచ దేశాలు, కంపెనీలకు ఐఈఏ సిఫారసులు**

పశ్చిమాసియా యుద్ధంతో ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ (ఐఈఏ) కీలక సిఫారసులు చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఇవ్వడం, వాహనాల వేగ పరిమితిని తగ్గించడం, వైమానిక సర్వీసులను తగ్గించడం వంటి చర్యలను చేపట్టాలని ప్రపంచ దేశాలు, కంపెనీలకు సూచించింది. ఈమేరకు ఇంధన వినియోగాన్ని, ధరల ఒత్తిళ్లను తగ్గించేందుకు 10 చర్యలను సూచిస్తూ ఒక నివేదికను ఐఈఏ విడుదల చేసింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు ఇంధన వనరుల డిమాండ్‌ను వీలైనంత తగ్గించడం ద్వారా ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని తెలిపింది. ఇక ఇదే సమయంలో ఆర్థికంగా బలహీనులైన వినియోగదారులకు ఊరటనిచ్చే నిర్ణయాలను ప్రభుత్వాలు ప్రకటించొచ్చని ఐఈఏ సూచించింది. ప్రజలు, వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థపై భారీ ఇంధన ధరల ప్రభావం పడకుండా చూడటానికి, ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి నిర్దిష్ట చర్యల అమలు అవసరమని పేర్కొంది.ప్రపంచ దేశాలు, కంపెనీలకు ఐఈఏ సూచనలివేఅర్హులైన ఉద్యోగులకు ప్రతివారం 3 పని దినాలు వర్క్ ఫ్రం హోం చేసే అవకాశాన్ని కల్పించొచ్చు. దీనివల్ల ప్రజా రవాణాలో



చమురు వినియోగం దాదాపు 2 నుంచి 6 శాతం తగ్గిపోతుంది. ఇక వ్యక్తిగత వాహనాల్లో ఆఫీసులకు వచ్చే వారి చమురు వినియోగం 20 శాతం దాకా తగ్గుతుంది.హైవేలపై వాహనాల వేగాన్ని కనీసం 10 కి.మీ/గంట మేర తగ్గించొచ్చు. దీనివల్ల చమురు వినియోగం కార్లలో 1 నుంచి 6 శాతం, భారీ సరుకు రవాణా ట్రక్కుల్లో 5 శాతం తగ్గుతుంది.బస్సులు, రైళ్ల లాంటి ప్రజారవాణాను, కార్ పూలింగ్ సదుపాయాలను ప్రోత్సహించాలి. దీనివల్ల చమురు వినియోగం 1 నుంచి 3 శాతం తగ్గుతుంది.ప్రధాన నగరాల్లో వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని వీలైనంత మేర తగ్గించాలి.విమానాల్లో బిజినెస్ క్లాస్ ప్రయాణాలను గణనీయంగా తగ్గించాలి. బిజినెస్ క్లాస్ కలిగిన విమాన సర్వీసులను 40 శాతం తగ్గిస్తే, జెట్ కిరోసిన్ డిమాండ్ 7 నుంచి 15 శాతం తగ్గుతుంది.అత్యవసరాలకు మాత్రమే ఎల్‌పీజీని వినియోగించాలి. సాధారణ అవసరాలకు ఇతరత్రా ఇంధన వనరులను వినియోగించాలి.పరిశ్రమల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలి.హర్మూజ్‌ను తెరిస్తేనే, సంక్షోభానికి శాశ్వత పరిష్కారం"హర్మూజ్ జలసంధిని తెరిస్తే, దాని మీదుగా ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు మొదలైతే ఇంధన సంక్షోభానికి శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం వల్లే ప్రపంచవ్యాప్తంగా ఈ సంక్షోభం ఏర్పడింది. సైనిక ఉద్రిక్తతల వల్ల హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు ఆగిపోయాయి. ఇంధన సంక్షోభం ప్రపంచ మార్కెట్లను కుదిపేస్తోంది. దీనివల్ల ముడి చమురు ధరలు పెరిగిపోతున్నాయి. బ్యారెల్ ముడి చమురు ధర ఇప్పటికే 100 డాలర్లు దాటింది. ఈ పరిణామంతో డీజిల్, జెట్ ఇంధనం, ఎల్‌పీజీ వంటగ్యాస్ వంటి ఇంధనాల ధరలు బాగా పెరుగుతున్నాయి. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు 400 మిలియన్ బ్యారెళ్ల అత్యవసర చమురు నిల్వలను మార్కెట్‌లోకి విడుదల చేయాలని మార్చి 11న అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ (ఐఈఏ)లోని సభ్యదేశాలు నిర్ణయించాయి. ఐఈఏ చరిత్రలో ఇంతభారీ మోతాదులో అత్యవసర చమురు నిల్వలను ఒకేసారి రిలీజ్ చేయడం ఇదే తొలిసారి" అని ఐఈఏ నివేదికలో పేర్కొన్నారు.ఇంధన మార్కెట్ల సుస్థిరతకు అన్ని రకాల చర్యలు : ఐఈఏ"ప్రపంచ ఇంధన మార్కెట్ల సుస్థిరతకు మద్దతు ఇచ్చేందుకు మేం అన్ని రకాల చర్యలను చేపడుతున్నాం. ఇటీవలే 400 మిలియన్ బ్యారెళ్ల అత్యవసర ముడి చమురు నిల్వలను మార్కెట్‌లోకి విడుదల చేయించాం. కీలకమైన ప్రపంచ దేశాల ప్రభుత్వాలతో నేను టచ్‌లోనే ఉన్నాను. ప్రధానమైన ఇంధన ఉత్పత్తి దేశాలు, ఇంధన వినియోగ దేశాలతో నేను సమన్వయం చేసుకుంటున్నాను" అని అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ (ఐఈఏ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాతిహ్ బిరోల్ తెలిపారు.భారత్‌పై యుద్ధం ప్రభావంప్రస్తుతం పశ్చిమాసియా యుద్ధం తారస్థాయిలో ఉంది. ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ పరస్పరం భీకర దాడులు చేసుకుంటున్నాయి. చమురు, సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) క్షేత్రాలు, కర్మాగారాలపైనా ఎటాక్స్ జరుగుతున్నాయి. దీంతో ఆయాచోట్ల ఇంధన వనరుల ఉత్పత్తి ప్రక్రియకు ఆటంకం కలుగుతోంది. భారత్ వినియోగించే ముడి చమురు నిల్వల్లో 88 శాతం విదేశాల నుంచే వస్తుంటాయి. ఇప్పుడు చమురు ధరలు మండిపోతుండటంతో, చమురు నిల్వల కొనుగోలుతో భారత కరెంట్ ఖాతా లోటు మరింత పెరిగే ముప్పు ఏర్పడింది. ఈ పరిణామం ప్రభావం భారత కరెన్సీ రూపాయిపైనా పడనుంది. ఫలితంగా దేశంలో ఇంధన, నిత్యావసరాల ధరలు పెరిగే ముప్పు ఏర్పడింది. ఇప్పటికైతే పెట్రోలు, డీజిల్ ధరలను భారత సర్కారు పెంచలేదు. కానీ ఎల్‌పీజీ వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ.60 పెంచారు.

# తెలంగాణలో బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు

**టీడీఆర్‌పై కొత్త గైడ్‌లైన్స్ జారీ**



తెలంగాణలో భవన నిర్మాణ నిబంధనలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) వినియోగంపై కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు 21 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను ఇకపై హైరైజ్‌గా పరిగణించనున్నట్లు స్పష్టం చేసింది. నిర్మాణ రంగంలో పారదర్శకత, క్రమబద్ధీకరణ లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది.కొత్త నిబంధనల ప్రకారం 2000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 40 అడుగుల రోడ్డు వద్ద 3 అంతస్తులు, 60 అడుగుల రోడ్డు వద్ద 4, 80 అడుగుల రోడ్డు వద్ద 5 అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. అయితే, 10 అంతస్తులు దాటిన భవనాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేసింది. 20 అంతస్తులు దాటిన భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్ కల్పించారు.750 నుంచి 2000 చదరపు మీటర్ల ప్లాట్లలో నిర్మించే 18 నుంచి 21 మీటర్ల ఎత్తున్న భవనాలకు టీడీఆర్ వాడకాన్ని తప్పనిసరి చేశారు. నాన్ హైరైజ్ భవనాలకు టీడీఆర్ ద్వారా సెట్‌బ్యాక్‌లో సడలింపులు ఇవ్వగా, హైరైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతించారు.భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసే సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి ముందు చెల్లించాల్సి ఉంటుందని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పులు నిర్మాణ రంగంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.



## వరుస ఫ్లాప్స్ తర్వాత స్పీడ్ పెంచిన నితిన్... మూడు కొత్త ప్రాజెక్టులతో సక్సెస్ ట్రాక్‌పైకి

టాలీవుడ్ హీరో నితిన్ ప్రస్తుతం తన కెరీర్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది. నితిన్ 2002లో తేజ దర్శకత్వంలో వచ్చిన 'జయం' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్ననితిన్ ఆ తర్వాత 'దిల్', 'సై' సినిమాలతో యూత్‌కు దగ్గరయ్యారు. అయితే మధ్యలో వరుస ఫ్లాప్స్‌తో సతమతమవుతున్న సమయంలో 2012లో వచ్చిన 'ఇష్క్' ఆయన కెరీర్‌కు మళ్లీ ఊపిరి పోసింది. అదే ఊపులో 'గుండె జారి గల్లంతయ్యిందే', 'హార్ట్ ఎటాక్', 'అ ఆ', 'భీష్మ' వంటి విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని నిరూపించారు. ముఖ్యంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ' నితిన్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. అలాగే 'భీష్మ' కూడా ఆయనకు పెద్ద హిట్‌గా నిలిచింది. అయితే ఆ తర్వాత వచ్చిన చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో, ఈసారి కథల ఎంపికలో నితిన్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.





## ఇది సినిమా కాదు.. ప్రేక్షకుల సహనానికి పరీక్ష.. 'ధురంధర్ 2'పై నటి రమ్య విమర్శలు!

బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా వచ్చిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తున్నప్పటికీ మరోవైపు విమర్శలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అధికార పార్టీ బీజేపీ ప్రచార చిత్రమని ఇప్పటికే పలువురు ప్రముఖులతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, మలయాళ దర్శకుడు దేవదత్ షాజీ తదితరులు ఈ సినిమా ఉద్దేశిస్తూ పరోక్షంగా కామెంట్లు చేశారు. అయితే తాజాగా కన్నడ నటి, మాజీ ఎంపీ రమ్య కూడా స్పందిస్తూ.. ఈ సినిమాపై విమర్శలు గుప్పించారు. రమ్య ఎక్స్ వేదికగా ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ఇప్పుడే 'ధురంధర్ 2' చూశాను.. బాబోయ్.. ఎంతో కంటెంట్ ఉన్న ఒక కథను ప్రేక్షకుల సహనానికి పరీక్షగా ఎలా మార్చాలో ఈ సినిమా ద్వారా నేర్చుకోవచ్చు. ఈ సినిమా చూస్తుంటే అసలు ముగింపు లేని ఒక బోరింగ్ సబ్జెక్ట్ చదువుతున్నట్లు ఉంది. ఒకానొక దశలో మన మెదడు పనిచేయడం ఆగిపోయి, స్క్రీన్ మీద జరుగుతున్న ఘోరాన్ని చూసి విరక్తితో నవ్వొస్తుంది. మీకు నిజంగా ఈ సినిమా చూడాలని ఉంటే, దయచేసి థియేటర్‌కు వెళ్లి మీ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దు. ఇది కేవలం ఓటీటీలో చూస్తూ, మధ్యలో ఫోన్ స్క్రోల్ చేస్తూ, అసలు నా జీవితం ఎటు వెళ్తోంది? అని ప్రశ్నించుకోవడానికి పనికొచ్చే సినిమా మాత్రమే. దర్శకత్వం, డైలాగులు, ఎడిటింగ్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, యాక్టింగ్.. ఇలా అన్నీ కూడా చాలా నాసిరకంగా ఉన్నాయి. మార్చి 19న రిలీజ్ డేట్ ఉందని వీరికి ఎవరూ చెప్పలేదా? లేక అంతా చెత్తగా ఉందని తెలిసినా "పర్లేదులే.. పంపించేయండి" అని రిలీజ్ చేసేశారా? అనిపిస్తుంది. 'ధురంధర్' మొదటి భాగం చూస్తున్నప్పుడు థియేటర్లో ఈలలు, చప్పట్లు, ఒక రకమైన ఎనర్జీ ఉండేవి. కానీ సెకండ్ పార్ట్‌లో ప్రేక్షకులు అస్సలు కనెక్ట్ అవ్వలేదు. థియేటర్ అంతా ఒక రకమైన నిరాశ స్పష్టంగా కనిపిస్తోంది. ఇక రణవీర్ సింగ్ ఈ సినిమాను తన భుజాలపై మోశారు అని అంటున్న వారికి నాదొక ప్రశ్న.. ఆయన అసలు ఏం మోశాడు? నాకు అక్కడ కేవలం ఆయన జుట్టు మాత్రమే కనిపించింది. మొదటి భాగంలో ఆ జుట్టుకు ఒక పర్సనాలిటీ, ఒక క్యారెక్టర్ ఉండేది. కానీ ఇందులో అది ప్రతి సీన్‌ను అడ్డుకుంటూ పిచ్చిగా ఉంది. బహుశా ఆ జుట్టుకు 'బెస్ట్ సపోర్టింగ్ రోల్' నామినేషన్ ఇవ్వాలేమో. సినిమాలో హింస గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఇది సినిమా లాగా లేదు..




## ఆకట్టుకుంటున్న బ్యాండ్ మేళం ట్రైలర్

కోర్టు చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న రోషన్, శ్రీదేవి తాజాగా బ్యాండ్ మేళం అనే చిత్రంలో జంటగా నటించారు. ఈ సినిమాను మార్చ్ 26న విడుదల చేయనున్నారు.దాంతో ఈరోజు ఉదయం చిరంజీవి గారి చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్‌లో గ్రామీణ నేపథ్యంలో సాగే కథను వినోదాత్మక సన్నివేశాలతో ఆసక్తికరంగా చూపించారు. రోషన్ తన నటనతో మెప్పించగా, శ్రీదేవి నటన, అందంతో ఆకట్టుకుంది. ట్రైలర్‌లో కామెడీ, ఎమోషన్, ప్రేమ అంశాలు సమానంగా కనిపించాయి. ఈ చిత్రానికి సతీష్ జవ్వాజి దర్శకత్వం వహించగా, ప్రముఖ కథ రచయిత కోన వెంకట్ నిర్మించారు. ఈ ట్రైలర్‌ను ప్రజెంట్ చేసిన విధానం, ఇందులో వచ్చిన నేపథ్య సంగీతం అన్నీ కలగలిపి ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలను రేకెత్తిస్తున్నాయి. మరి కోర్టు మూవీతో మంచి సక్సెస్ అందుకున్న ఈ జంట 'బ్యాండ్ మేళం'తో కూడా అదే ఇంపాక్ట్‌ను చూపిస్తుందేమో చూడాలి. ఈ చిత్రాన్ని మొదట మార్చ్ 13న విడుదల చేయాలని అనుకున్నారు. అందుకు అనుగుణంగా పెద్ద ఎత్తున ప్రచారాలను కూడా నిర్వహించారు. కానీ సడన్గా పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించడంతో ఈ మూవీ బృందం వెనక్కు తగ్గి సినిమా విడుదలను పోస్ట్ పోన్ చేసుకుంది. అలా దాదాపు ఈ సినిమా మొదట అనుకున్న దానికంటే రెండు వారాలు ఆలస్యంగా విడుదల అవుతుంది. దానితో ఈ మూవీ బృందం వారు ఈ రెండు వారాల్లో కూడా ప్రమోషన్లను గట్టిగానే నిర్వహించారు. అది కూడా ఈ సినిమాకు కాస్త ప్లస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## త్వరలో పెళ్లి? మొహమాటమే లేదన్న హీరో

ఇప్పటివరకు తేజ సజ్జాను హీరోగానే చూశాం.. కానీ త్వరలో అతడిని ఓ హోస్ట్‌గానూ చూడబోతున్నాం. బాలీవుడ్‌లో వచ్చిన ద ట్రైటర్ షో త్వరలోనే తెలుగులోనూ రానుంది. సెలబ్రిటీలు పాల్గొనే ఈ షోకి తేజ సజ్జా వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని అమెజాన్ ప్రైమ్ అధికారికంగా వెల్లడించింది.

**మొహమాటం లేదు**


ఇదిలా ఉంటే తాజాగా ఓ ఈవెంట్‌లో తేజ సజ్జా పెళ్లి వార్తలపై స్పందించాడు. త్వరలోనే నా పెళ్లి జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. అందులో నిజం లేదు. ఏదైనా ఉంటే నేనే చెప్తాను. ఒకవేళ పెళ్లి చేసుకుంటే నిర్మొహమాటంగా సిల్వర్ జ్యువెలరీ వేసుకుని మరీ ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాను. ఇకపోతే ఇక్కడ స్వయంవరం జరగడంలేదు, కాబట్టి నా పెళ్లి గురించి చర్చ వద్దు అని చెప్పాడు.

**టాలీవుడ్‌లో పెళ్లి సందడి**

కాగా ఈ ఏడాది ప్రారంభంలోనే పలువురు సెలబ్రిటీలు పెళ్లిపీటలెక్కారు. విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నా ఫిబ్రవరి 26న వివాహం చేసుకున్నారు. అల్లు అర్జున్ సోదరుడు, హీరో శిరీష్ మార్చి 6న పెళ్లి చేసుకున్నాడు. కొంతంకాలంగా ప్రేమలో ఉన్న నయనికా రెడ్డి మెడలో మూడు ముళ్లు వేశాడు. తాజాగా బిగ్‌బాస్ బ్యూటీ పునర్నవి భూపాలం కూడా వైవాహిక బంధంలో అడుగుపెట్టింది. అటు బెల్లంకొండ శ్రీనివాస్ కూడా ఇటీవలే తనకు కాబోయే భార్యను పరిచయం చేశాడు.



## ఓటీటీలో చూడకపోతే చాలా మిస్ అయినట్టే



కొంతమంది స్టార్ హీరోలు నటించిన సినిమాలతో పోలిస్తే పెద్దగా అంచనాలు లేని చిన్న సినిమాలు ఈ మధ్యకాలంలో ఓటీటీలో పెద్ద స్థాయిలో ఇంపాక్ట్ చూపిస్తున్నాయి.ఓ లేడీ ఓరియంటెడ్ చిత్రం ప్రస్తుతం డిజిటల్ ప్లాట్ ఫామ్ లో అద్భుతమైన రికార్డులను సొంతం చేసుకుంటుంది. ఇంతకు ఆ సినిమా ఏది అనుకుంటున్నారా? ఆ చిత్రం పేరు మేడ్ ఇన్ కొరియా. ఇందులో 'ఓజీ' బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ ప్రధాన పాత్రలో నటించింది. ఈ ముద్దుగుమ్మ నటించిన మొదటి లేడీ ఓరియంటెడ్ చిత్రం ఇదే కావడం విశేషం. ఇందులోని ఈమె నటనకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ తమిళ చిత్రం 2026 మార్చి 12 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. చిన్నప్పటి నుండి కొరియా వెళ్లాలని ఎంతో ఆశ ఉన్న అమ్మాయి ఒక అబ్బాయితో ప్రేమలో పడుతుంది. కొరియా వెళ్ళాక అతడు మోసం చేశాడని తెలుసుకొని బాధపడి, ఆ తర్వాత తనకు నచ్చిన దేశంలో ఎలా జీవితాన్ని ముందుకు సాగించింది అనే పాయింట్ తో ఈ చిత్రం ముందుకు సాగుతుంది. చాలా సింపుల్ స్టోరీ లైన్ అయినా కూడా ఈ చిత్రాన్ని దర్శకుడు కార్తీక్ అద్భుతంగా డీల్ చేశాడు. చాలామంది దీనిపై మంచి ఫీల్ గుడ్ చిత్రమని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ చిత్రానికి జనాల నుండి మంచి రెస్పాన్స్ వస్తుండడంతో 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ మూవీ ఇండియాలో నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతుంది. ఈ మధ్యకాలంలో భారీ క్రేజ్ ఉన్న సినిమాల ఓటీటీ ఎంట్రీ లేకపోవడంతో మరికొంత కాలం పాటు ఈ సినిమా ఇంపాక్ట్ ఇలాగే కొనసాగుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.